


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 28, జూలై 2023 | 16 పేజీలు




# ముంచెత్తిన వరద

- మోతె సంగమేశ్వరస్వామి ఆలయం చుట్టూ చేరిన వరద నీరు
- లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి జగదీష్‌రెడ్డి
- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు
- వరద ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు ముంచెత్తింది. ఎగువ ప్రాంతాల నుండి ఒక్కసారిగా వరద వస్తుండడంతో ఎవరికీ ఏమీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. జనం ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. పరిస్థితులను గమనిస్తున్న అధికారులు కూడా ప్రజలను అప్రమత్తం చేసి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒక వైపు ప్రభుత్వం, మరో వైపు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో గురువారం వివిధ శాఖల అధికారులు వరద వస్తున్న, వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజాప్రతినిధులను, ప్రజలను అప్రమత్తం చేశారు. రెవిన్యూ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, పోలీస్, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖ తదితర అధికారులు నిండిన చెరువులు, అలుగు పోస్తున్న చెరువులు, కుంటలను పరిశీలించి సూచనలిచ్చారు. వరద నీటిని దిగువకు మళ్లించేందుకు



## నాగార్జున సాగర్ జలాశయ నిటిమట్టం

నాగార్జునసాగర్, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజురోజుకు తగ్గుతుంది. గురువారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 515.60 అడుగులు 141.3752 టిఎంసిలకు సమానంగా ఉన్నది. కుడి కాలువకు 4940 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 1350 క్యూసెక్కులు,మొత్తం నీటి విడుదల 6290 క్యూసెక్కులుగా ఉన్నది.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



2లో...

## వామ్మో.. వలిగొండ

- ఎడతెరుపు లేని భారీ వర్షం
- భారీ వర్షానికి మల్లెపల్లి చెరువుకు గండి
- చెరువు వద్ద ప్రజలకు తీవ్ర ఆంక్షలు విధించిన ఏసీపీ మొగులయ్య
- రోడ్డుకు అడ్డంగా కూలిన భారీ వృక్షం ..రాకపోకలకు తీవ్రఅంతరాయం



## జల దిగ్బంధంలో ఆత్మకూర్ఎస్ గ్రామాలు

- వర్షపు నీటితో పొంగిపొర్లుతున్న చెరువులు, కుంటలు
- రాకపోకలకు అంతరాయం



## మూసీ ప్రాజెక్టుకు భారీగా వరద

8గేట్లు 5ఫీట్ల మేర ఎత్తి నీటి విడుదల









మధ్యపేజీలో...

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : ఇప్పటికే గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థలో ఉన్న భవనాలు నాని ఉంటాయని ఏమాత్రం పెద్ద వర్షం వచ్చినా కూలిపోయి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో అధికారులు వాటిని గుర్తించి తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గురువారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జూన్ మీటింగ్ ద్వారా క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో గత పది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన అధికారులను కోరారు. వర్షాలు గంటల వ్యవధిలోనే చిన్నగా ప్రారంభమై ఎక్కువ సెంటీమీటర్లకు చేరుకొని అధిక వర్షపాతం నమోదు అవుతున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తుందని ఆయన వివరించారు. ఇప్పటికే గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థలో ఉన్న భవనాలు నాని ఉంటాయని ఏమాత్రం పెద్ద వర్షం వచ్చినా కూలిపోయి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున, పట్టణ గ్రామీణ ప్రాంతాలలో అధికారులు వాటిని గుర్తించి తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు నిండి గండ్లు పడే అవకాశం ఉంటుందని ఆయా ప్రదేశాలలో చాపలు పట్టడం లేదా ఈతకు వెళ్లేవారుంటారు. అలాంటి వారిని అధికారులు నిరోధించాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలకు సెలవుల కారణంగా సరదా కోసము చెరువుల వద్దకు వెళుతుంటారు. తల్లిదండ్రులు వారి పట్ల దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాగుల వద్దకు వెళ్లి ప్రాణాల మీద కొని తెచ్చుకోవద్దని ప్రజలను కోరారు. వరదల కారణంగా రోడ్లు దెబ్బతినే అవకాశం ఉన్నందున పోలీస్ శాఖ ట్రాఫిక్కు సంబంధించి తగిన బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణశాఖ జారీ చేసే హెచ్చరికలు సూచనలు అధికారులు తప్పక పాటించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పక అనుసరించి ప్రజలను ఎప్పటికప్పుడు కంటికి రెప్పలా కాపాడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ మండల స్థాయి అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆయన కోరారు. అనంతరము వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇరిగేషన్ శాఖకు సంబంధించిన చెరువులు, కుంటల వివరాలు ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు. గండ్లు పడే అవకాశం ఉన్న చెరువులు, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్ శాఖ ద్వారా తగు హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఆర్ అండ్‌బి శాఖ అధికారులు కల్వర్టులు, రోడ్ల మరమ్మత్తులపై దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా గతంలో వరదలు వచ్చి దెబ్బతిన్న వాటిని గుర్తించి సమస్య ఆత్మకంగా భావించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రిసిటీ అధికారులు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరి చేస్తూ, శిథిలావస్థలో ఉన్న స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను అమర్చాలన్నారు. అదేవిధంగా విద్యుత్ పనులకు అవసరమైన జాగ్రత్తలు చేతి గ్లౌజులు, బూట్లు ధరించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు చెబుతూ, రెస్క్యూటీవ్లను, మొబైల్ మెడికల్ క్యాంపులను సిద్ధంగా ఉంచాలన్నారు. పంచాయతీరాజ్, మున్సిపాలిటీ అధికారులు పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఈదురు గాలులకు కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు. పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తగిన బందోబస్తు చర్యలు తీసుకొని ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ, నకిరేకల్ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, అదనపు కలెక్టర్లు కుష్బూగుప్తా, జే.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.





# గ్రీనరీ పనులను వేగవంతం చేయాలి

సుందరీకరణ పనులను పరిశీలించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట : సూర్యాపేట పట్టణ సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. సద్దుల చెరువు చుట్టూ పచ్చదనం ఉట్టిపడుతుంది. గ్రీనరీతో సెల్ఫీ పాయింట్లు ఆకట్టుకుంటున్నాయి. శరవేగంగా సాగుతున్న పట్టణ సుందరీకరణ పనులను గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పరిశీలించారు. మెడికల్ కళాశాల, సద్దుల చెరువు, మినీ ట్యాంకు బండు వద్ద జరగాల్సిన పనులను మంత్రితో పాటు అధికారులు కూడా పర్యవేక్షించారు. ట్యాంకు బండ్ నుండి జాతీయ రహదారి వరకు చెరువు కట్ట పొడవునా ఏర్పాటు చేసిన రకరకాల పూల మొక్కలు వాహనదారులకు కనువిందు చేస్తున్నాయి. ఎన్‌టిఆర్ చౌరస్తా, జనగాం క్రాస్‌రోడ్డులో ఆధునికీకరణ పనులు వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. వర్షాలకు ఎన్‌టిఆర్ పార్కు వద్ద దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం మెడికల్ కళాశాల హాస్టల్‌కు మరో గేటును ఏర్పాటు చేయాలని సూచించారు. సూర్యాపేటను దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు జరిగే యజ్ఞంలో అధికారులు, ప్రజలు భాగస్వామ్యమై సహకారం అందించాలని మంత్రి జగదీష్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నార.

# మంత్రి జగదీష్ రెడ్డి ని కలిసిన అదనపు కలెక్టర్ ప్రియాంక



సూర్యాపేట, జనవరి 27,ప్రభాతవార్త: సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్ ప్రియాంక రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి జగదీష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం జిల్లా కేంద్రం లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో మంత్రిని కలిసి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా వారు అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఉత్సాహంగా పనిచేయాలని, ఉద్యోగ విధుల నిర్వహణలో ప్రజల మెప్పు పొందాలని ఈ సందర్భంగా మంత్రి, సూచించారు.

# పోలింగ్ కేంద్రాల క్రమ బద్ధీకరణపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ యస్. వెంకట్రావ్.



సూర్యాపేట, జనవరి 27,ప్రభాతవార్త: పోలింగ్ కేంద్రాల క్రమ బద్ధీకరణ వేగంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ యస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పోలింగ్ కేంద్రాల క్రమ బద్ధీకరణ పై గుర్తింపు పొంది న రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజక వర్గాల వారీగా వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పేర్ల మార్పు అలాగే పాత పోలింగ్ కేంద్రాల మార్పుల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏమైనా తమ అభ్య అంతరాలు ఉంటే తెలియచేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిశీలనకు టీమ్స్ పంపించి వాటి యొక్క స్థితిగతుల పై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని , ఓటర్ సవరణ జాబితా పూర్తి స్థాయిలో ఉండేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ ఏ. వెంకట రెడ్డి, తహాసీల్దార్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు, సి.పి.యం నుండి కోటా గోపి, బి.ఆర్.ఎస్ నుండి దేవర శెట్టి సత్యనారా యణ , బి.యస్.పి నుండి స్టాలిన్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి



బీబీనగర్, జూలై 27 ప్రభాతవార్త : భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ఎక్కడా ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. గురువారం బీబీనగర్ మండలం రుద్రవెల్లి వాగు, ఆలేరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, శారాజిపేట చెరువు, కొలనుపాక వాగు మోత్కూరు పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. జిల్లాలో భారీ వర్షాలు, వరదల దృష్ట్యా క్షేత్ర స్థాయిలో పరిస్థితులను తెలుసుకుంటూ వర్షాల వల్ల ఉత్పన్నమైన సమస్యలను చక్కదిద్దేందుకు అధికారులకు మార్గదర్శకాలను చేశారు. చెరువుల, కుంటల తాజా పరిస్థితి, గ్రామాల్లో నీటి ప్రవాహాలు ఉధృతి వివరాలను తెలుసుకున్నారు. గ్రామాల్లోని చెరువులు, కుంటలు, నీటి ప్రవాహాల వద్ద 24 గంటల గస్తీ ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంగటనలు జరుగకుండా మానిరటింగ్ చేయాలన్నారు. లోలెవల్ వంతెనలు, కాజ్ వేల గుండా కాలి నడకన, బైక్‌లు, వాహనాల రాకపోకలు లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పూడికలు తీయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, ఆలేరు తహశీల్దార్ రామకృష్ణ, ఆలేరు మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, ఆలేరు ఎంపిడిఓ జ్ఞానేశ్వర్, మోత్కూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, అధికారులు తదితరులున్నారు.

# రైతు ఉత్పత్తిదారుల కంపెనీని సందర్శించిన నాబార్డు బృందం



కట్టంగూర్, జూలై 27 ప్రభాతవార్త : మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిగోని గంగదేవిగూడెంలో గల రైతు ఉత్పత్తిదా రుల కంపెనీ లిమిటెడ్‌ని సందర్శించ డానికి మేనేజ్ రాజేంద్రనగర్ వారు శిక్షణ పొందుతున్న పది రాష్ట్రాల నాబార్డు వివిధ స్థాయి అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సందర్శించారు. ఈసందర్భంగా వారు కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. ముఖ్యంగా రైతులకు అందిస్తున్న ఇన్‌పుట్‌ను, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులను నాణ్యమైన,మార్కెట్ కంటే తక్కువకు అందించడం,నిమ్మకాయ గ్రేడింగ్ మిషన్‌తో గ్రేడింగ్ చేసి ట్రేడింగ్, రెండవరకం నిమ్మకాయ సోలార్ డ్రాయర్ ద్వారా ఎండబెట్టి ఒరుగులు మార్కెట్ చేయడాన్ని పరిపాలన విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిజిఎం ఎఫ్ఎస్‌డిడి మనూష్‌కుమార్ బెహరా మాట్లాడుతూ కంపెనీలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కలిగివుండటంపై సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఖఅందుకుఅభినందిస్తున్నట్టు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో నాబార్డు అధికారులు తపన్‌కుమార్‌సాహూ, వినయ్‌కుమార్, సత్యనారాయణ, హార్టికల్చర్ అధికారి ఎ.విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, ఐఆర్‌డిఎస్ అధ్యక్షులు వాడపల్లి రమేష్, సిఎస్ఎ ప్రతినిధి ఒరుగంటి రామ్మూర్తి, కంపెనీ చైర్‌పర్సన్ చౌగోని సైదమ్మ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# బుద్ధవనాన్ని సందర్శించిన బాలీవుడ్ నటుడు గగన్ మాలిక్



నాగార్జునసాగర్, జులై 27, ప్రభాతవార్త: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జు నసాగర్ బుద్ధవనాన్ని బాలీవుడ్ నటుడు, క్రికెటర్ గగన్ మాలిక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. గగన్ మాలిక్ సిద్దార్థ గౌతమి సినిమాలో గౌతమ బుద్ధునిగా, జీ టీవి రామాయణంలో రాముడిగా పాత్రలు పోషించి ఆదర్శ నటుడిగా ఐక్యరాజ్య సమితి అవార్డును కైవసం చేసుకు న్నాడని వారు తెలిపారు. అనంతరం బుద్ధవనం జాతకవనం, ధ్యానవనం, శ్రీలంక అవునక బుద్ధ విగ్రహం, ఇతర స్థూపాలను సందర్శించి అమితానందాన్ని వ్యక్తపరి చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ రాజా, ఓ.ఎస్.డి సుడాన్‌రెడ్డి, శ్యాంసుందర్,ఈమని శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

కొండమల్లేపల్లి, జులై 27 ప్రభాతవార్త



గురువారం గ్రామపంచాయితీ కార్మికుల 22వ రోజు సమ్మెలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులు 22రోజులుగా సమ్మె చేస్తున్నా వారి యొక్క సమస్యలు పరిష్కరించుకుండా పెడచెవిన పెడుతున్నారని కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకుండా ప్రభుత్వం మొడివైఖరి అవలంభిస్తుందని సామరస్య పూర్వక వాతావరణంలో వారియొక్క సమస్యలు పరిష్కరించాలని వారియొక్క కనీస వేతనం అమలుచేసి వారికి ఉద్యోగ భద్రత ఈఎస్ఐ అమలు చేయాలని కనీస వేతన చట్టం అమలు చేయకుండా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎంఎల్ఎలు, ఎంపిలకు ప్రజాప్రతినిధులు మొరపెట్టుకున్న వినతి ప్రభుత్వాలు ఇచ్చిన ప్రభుత్వం వారి సమస్యలు పెడచెవిన పెడుతుందని వారిపట్ల కనీసం జాలిదయ లేకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకటరాములు, జిపి సంగం మండల అధ్యక్షులు కోట్ల సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు గుండాల వెంకటయ్య, పొట్ట ల క్ష్మణ్, అలివేలు, శ్రీలత, అంజమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి: కర్ణకంటి కిరణ్

కొండమల్లేపల్లి, జులై 27 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి మండలంలోని కోల్‌ముంతలపాడు గ్రామపంచాయితీ పరిధిలోని జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న 202 సర్వేనెంబర్‌లో ప్రభుత్వ భూమి 295 ఎకరాలు ఉన్నది ఇట్టి భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నారని అట్టి భూమిని ఆక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జనసమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్ణకంటి కిరణ్, కొండమల్లేపల్లి మండల తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈసర్వే నంబర్ 202లోని భూమి జాతీయ రహదారి అనుకొని ఉండటంతో ఈభూమి విలువ కోట్లల్లో పలుకుతున్నది కావున కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ భూమిని కాజేయాలని చూస్తున్నారు. కర్ణకంటి కిరణ్ పేర్కొన్నారు. అదేవిధంగా కాపాడాల్సిన వారే ఈభూమికి అక్రమాలకు పాటుపడటం శోచనీయమని పేర్కొన్నారు. కావున ఈ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని అట్టి భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని కోరడం జరిగింది. ఇంకా విచారకరమైన విషయమేమిటి అంటే నిర్మాణాలకు కొంతమంది అధికారులు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందని తెలియజేయడం జరిగింది. కావున ఈయొక్క సర్వే నంబర్‌లోని 202 ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలనే కోరారు. ఈకార్యక్రమంలో రమావత్ సురేష్ నాయక్, అంజి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మూసీ వృథా నీటితో చెరువులను నింపాలి

### సహకార సంఘం చైర్మన్ గడ్డం స్పురధర్‌రెడ్డి

వేములపల్లి, జులై 27 ప్రభాతవార్త



గత కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఎగువనుంచి వస్తున్న నీటి ప్రవాహంతో మూసి ప్రాజెక్టు నుంచి వస్తున్న నీటి ప్రవాహంతో మూసి ప్రాజెక్టు నుంచి దిగువకు విడుదల చేసిన వృథా నీటితో చెర్వులను నింపాలని వేములపల్లి మండలం సల్కునూర్ వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్పురధర్ రెడ్డి అన్నారు. వృథాగాపోతున్న నీటిని మళ్లించి సమీపంలోని గొలుసుకట్టు చెర్వులను నింపినట్లయితే రైతులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. మూసినుంచి వృథాగా ప్రవహిస్తున్న నీటిని కల్వెల పాలెం, చల్లగూడెం, పోరెడ్డిగూడెం చెర్వులను నింపేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సల్కునూరు సహకార సంఘంలో అందు బాటులో ఎరువులు,వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులను అందు బాటులో ఉన్నాయని వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్పురధర్ రెడ్డి తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అసెంబ్లీ ఎన్నికలో మూడోసారి బిఆర్ఎస్‌పార్టీ గెలుపు ఖాయం

### ......ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,27జులై,ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన 80మంది కాంగ్రెస్ పార్టీనుంచి ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు,జిల్లా నాయకులు ముద్దం జోగయ్యగౌడ్, ఉప సర్పంచ్ ఈరటి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల రాములు,వార్డు సభ్యులు పిట్టల సాయిలు,ఈరటి చిన్న శేఖర్, కొప్పుల రాములుగౌడ్, నేనావత్ సుమన్, స్టాల్ రాములు, కొప్పుల యాదయ్య, ముద్దం తిరుపతయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

వేములపల్లి, జులై 27 ప్రభాతవార్త




మణిపూర్ ఘటనలను నిరసిస్తూ, బిజెపి ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ తక్షణమే శాంతిని నెలకొల్పాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో నిరసన తెలియజేసి సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా రెండు తెగల మధ్య హింసాకాండ చెలరేగుతూ అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ అక్కడి బిజెపి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం గాని ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇటీవల ఆదివాసీ మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం సభ్య సమాజం తలదించుకునే చర్య అన్నారు. పార్లమెంటులో సమావేశాల్లో రాజ్యసభ విపక్ష సభ్యులు మణిపూర్ ఘటనలపై చర్చలు జరపాలంటే సభలు వాయిదా వేయడం ప్రధాని మోదీ చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. తక్షణమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్కడికి వెళ్లిచర్చలు జరిపి శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లానాయకులు రొండి శ్రీనివాస్, ఎంపిటిసి చల్లబొట్ల చైతన్య, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను, నాయకులు వడ్డెగాని సైదులు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సమృద్ధి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్,జులై 27 ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని బిజెపి మండలపార్టీ అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సుమారు 1.25 లక్షల ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని మండలకేంద్రంలోని కిసాన్ సమృద్ధి కేంద్రం వద్ద పార్టీ నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఈతొమ్మిది సంవత్సరాల లో రైతులకు లబ్ధి చేకూర్చిన పథకాలు,వివిధ రకాలుగా అందించిన సబ్సిడీల గురించి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలియజేశారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల సైదులు, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్,మండల ఉపాధ్యక్షులు కత్తుల హనుమంతు, గ్రోమోర్ మేనేజర్ నవీన్,శ్రీనాథ్,రైతులు చెరుకు సైదులు, మాదగోని దశరథ, శివ,రాములు, నర్సయ్య పాల్గొన్నారు.

## 29న ఏకాదశి తృతీయ మహాయజ్ఞం

కట్టంగూర్,జులై 27 ప్రభాతవార్త

లోకకల్యాణం కోసం శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో శ్రీకారం చుట్టిన ఏకాదశి ఏడాది మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈనెల 29వ తేదీ శనివారం రోజున పద్మిని ఏకాదశి పర్వదినం సందర్భంగా తృతీయ యజ్ఞ కార్యక్రమం ఉదయం 9 గంటలకు నిర్వహించబడును.ఈ క్రతువులో కూర్చునేందుకు ఆసక్తి కలిగిన భక్తులు ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మగారిని సంప్రదించాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## లబ్ధిదారులను గుర్తించాలి - ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్

గరిడేపల్లి, జులై 27 ప్రభాతవార్త



పండ్ల తోటల పెంపకంపై ఆసక్తిగల రైతులను గుర్తించాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ పథకంపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించి ప్రభుత్వం అందించే రాయితీలను వివరించి అన్ని గ్రామాల్లో ఆసక్తిగల రైతులను గుర్తించాలని కోరారు. మండలంలో హరితహారం కార్య క్రమాన్ని కొనసాగించాలని, వర్షాలు కురుస్తున్నందున మొక్క లు నాటే కార్యక్రమం, ఇంటింటికి 6మొకల పంపిణీ కార్యక్రమం చేపట్టి పూర్తిచేయాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని ప్ర తి ఒక్కరు దీనిలో భాగస్వామ్యులయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వం లక్ష్యం పూర్తిచేసేందుకు కృషి చేయాలని కోరారు. నాటిన మొక్కలు బతికేందుకు శ్రద్ధ తీసుకునేవిధంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు. మొక్కలు పెంపకం ప్రభుత్వం కార్యక్రమంలో భాగం కావద్దని, ప్రతి ఒక్కరికి బాధ్యత కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వనజ, ఎంపిఓ మౌలానా, ఏపిఓ సురేష్‌తో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరు లు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గరిడేపల్లి, జులై 27 ప్రభాతవార్త



మండలంలో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ కార్తీక్ కోరారు. ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం జరిగిన మండల అధికా రుల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న మూడురోజులలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైన శిథిలావస్థలో ఉన్న భవనాలుంటే అందులో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వాగులు, చెరువులు పొంగి పొర్లితే ఆనీళ్ల రోడ్లమీదకు వస్తే ఆరోడ్లను బా ్లక్ చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు ప్రజలు ఈమూడురోజులు ప్రయాణాలను తగ్గించుకోవాలని కోరారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. భారీ వర్షాలకు గా లి భీభత్సానికి కరెంటు స్తంభాలు పడిపోయే ప్రమాదం ఉంటుందని విద్యుత్ సిబ్బంది వెంటనే అవసరమైన చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఇ ప్పటివరకు శిథిలావస్థకు చేరిన భవనాలు, చెరువులు పొంగిన సంఘటనలు జరగలేదన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వనజ, పోలీస్‌శాఖ నుంచి లక్ష్మినర్సింహ విద్యుత్ సిబ్బంది, పంచాయతీ అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణంలో మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కోదాడ రూరల్, జూలై 27 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని పల్లె దవాఖానాను గురువారం జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు మానవుని శరీరంపై ప్రభావం చూపిస్తాయన్నారు. నీరు, ఆహార సంబంధిత, కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు అప్రమత్తండా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో 040 24651119 నెంబర్‌కు ఫోన్ చేయ వచ్చన్నారు. గర్భిణీలు అత్యవసర పరిస్థితుల్లో 102 వాహనాన్ని సంప్రదించ వచ్చన్నారు. నీళ్ల విరేచనాలు అయ్యే వారు ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి ఓఆర్ఎస్‌ను ఉపయోగించుకోవాలన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కిరోసిన్, మడ్ ఆయిల్ ఉపయోగిస్తే దోమలు పుట్టకుండా నివారించవచ్చన్నారు. తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన వారు 14416 ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే విధానాన్ని పాటించాలన్నారు. నీటిని కాచి చల్లార్చి వడగట్టి వాడుకోవడం అత్యుత్తమ మార్గమని, దీంతో నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను ఎక్కువ శాతం అరికట్టవచ్చని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యురాలు సుష్మ, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మీసుధ, చంద్రకళ, ఆశా కార్యకర్తలు కళావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



## మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్‌పర్సన్

*కోదాడ రూరల్, జూలై 27 ప్రభాతవార్త*



పట్టణంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణ పరిధిలోని లక్ష్మీపురం రైతుల పొలాల నుండి వస్తున్న వరద తాకిడికి తట్టుకోలేక ప్రధాన రహదారిపై ఉన్న గూనలు కుంగిపోవడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ గురువారం స్పందించి యుద్ధప్రాతిపదికన వెంటనే కొత్త గూనలు వేయించి మరమ్మత్తు పనులు చేయించారు. ఈ పనులను ఆమె దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, అలవాల అపర్ణ వెంకట్, తిపిరిశెట్టి సుశీల రాజు, ఎఇలు అంజలి, శేఖర్, అనిల్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

*నడిగూడెం, జూలై 27 ప్రభాతవార్త*

వర్షాలకు మండలంలోని వరద ప్రవహిస్తున్న, వరద ప్రభావిత ప్రాంతాలను గురువారం అధికారులు పరిశీలించారు. నడిగూడెం, బృందావనపురం, రత్నవరం, శ్రీరంగాపురం తదితర గ్రామాల్లో చెరువులు, కుంటలు, వాగులు, మట్టి ఇళ్లు, దెబ్బతిన్న రోడ్లను, లోతట్టు ప్రాంతాలను స్పెషల్ ఆఫీసర్ సతీష్‌కుమార్, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రత్నవరం గ్రామం ముందు అలుగుపై కాజ్‌వే దెబ్బతినగా పరిశీలించి అడ్డుగా ఉన్న మొక్కలను జెసిబితో తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం. ఏడుకొండలు, వ్యవసాయశాఖ అధికారి రాజగోపాల్‌రావు, పశు వైద్యాధికారులు రవికుమార్, అఖిల పాల్గొన్నారు.



## మొహర్రం వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపిపి దంపతులు

*కోదాడ టౌన్, జూలై 27 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామంలో గురువారం మొహర్రం వేడుకల్లో భాగంగా మాజీ ఎంపిపి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగవేటి రామారావు, మాజీ ఎంపిటిసి వంగవేటి ధనలక్ష్మి దంపతులు గంధం తీసుకుని ముస్లిం సోదరులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగవేటి రామారావు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నాలుగు శాతంగా ఉన్న ముస్లిం రిజర్వేషన్లను ఇవ్వడంతో పాటు రాజకీయంగా ఉన్నత పదవులు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*మునగాల, జూలై 27 ప్రభాతవార్త*



గత కొద్ది రోజుల నుండి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ లోకేష్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయన్నారు. ఇలాంటి సమ యంలో ప్రజలు ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. అదే విధంగా పాత భవనాలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్ల కింద ఎవరూ ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు ప్రారంభం అయినందున రైతులు తమ పొలాల్లో వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్టార్టర్లు స్విచ్ ఆన్, ఆఫ్ చేయవద్దన్నారు. రోడ్ల వెంట ఉన్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా రానున్న రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే స్థానిక పోలీసులు, 100కు డయల్ చేసి సమాచారం అందజేసి పోలీస్ వారికి సహకరించాలన్నారు.

## కిట్స్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు

*కోదాడ టౌన్, జూలై 27 ప్రభాతవార్త*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం యూత్ - 20 హెల్త్ వెల్‌బీయింగ్ అండ్ స్పోర్ట్స్, రాజయోగ మెడిటేషన్‌పై బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారిచే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రహ్మకుమారి సిస్టర్ శివలీల పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినిలు ఉద్వేగాల నియంత్రణ, మానసిక ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, పాజిటివ్ థింకింగ్ సాధించుటకు రాజయోగ మెడిటేషన దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కొత్తపల్లి సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, ఏవో కృష్ణారావు, విద్యార్థినిలు




## ఉధృతంగా ప్రవహిస్తున్న పాలేరు

### ఖమ్మం జిల్లాకు నిలిచిపోయిన రాకపోకలు

*అనంతగిరి, జూలై 27 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గోండ్రియాల గ్రామం సమీపంలో ఉన్న పాలేరు వాగు గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఖమ్మం జిల్లాకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ మేరకు గ్రామ ప్రజలను వాహనదారులను అప్రమత్తం చేసేందుకు తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపిడివో విజయశ్రీ, ఇరిగేషన్ డీఈ రాంప్రసాద్, ఎంపీవో జగదీష్, ఇరిగేషన్ ఏఈ జీవన్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంగమ్మ, స్థానిక సర్పంచ్ నెల్లూరి లీలావతి బాబూరావు, ఎంపిటిసి మన్నెం కృష్ణవేణి హరీష్ చర్యలు చేపట్టారు.

## ఛలో కలెక్టరేట్‌కు తరలిన కార్మికులు

*నడిగూడెం, జూలై 27 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 22వ రోజుకు చేరింది. ఛలో కలెక్టరేట్‌లో భాగంగా గురువారం గ్రామపంచాయితీ కార్మికులు ప్రదర్శనగా సూర్యాపేటకు తరలివెళ్లారు. అందకు ముందు గ్రామంలో ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు. వారి సమ్మెకు పలు పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక మండల కన్వీనర్ బెల్లంకొండ సత్యనారాయణ, సిఐటియు నాయకులు ఎస్‌కె లతీఫ్, రైతు సంఘం మండల కార్యదర్శి బీరవల్లి సుధాకర్‌రెడ్డి, గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు చిమట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు జాగ్రత్తలు పాటించాలి -సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి ఎస్‌పీ రాజేంద్రప్రసాద్



***ఆత్మకూర్ఎస్, జూలై 27, ప్రభాతవార్త:***

ఆత్మకూర్ మండలం నశీంపేట గ్రామం ఏపూరు రోడ్డులో ఉన్న కల్వర్టు నీటి తాకిడికిలోనై పైనుండి వరద నీరు ప్రవహిస్తూ ప్రమాదకర పరిస్థితి ఏర్పడతంతో ఆ ప్రదేశాన్ని జిల్లా ఎస్‌పీ రాజేంద్రప్రసాద్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా సిబ్బందిని నిఘా ఉంచాలని సంబందిత ఎస్ఐ, సీఐని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్‌పీ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలోని వాగులు, నదులు, చెరువులు నుండి నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని చోట్ల రోడ్లపై ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి అని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా కల్వర్టులు, డ్యాంలు, బ్రిడ్జిలు రోడ్డపై పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎస్‌పీ కోరారు. 24 గంటలు పోలీస్ సేవలు అందుబాటులో ఉంటాయి, ప్రజలు అత్యవసర సమయాల్లో పోలీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలు, వృద్దులు ఒంటరిగా బయటకు వెళ్లవద్దు రోడ్లపై వాహనాలను నిదానంగా నడపాలి, విద్యుత్ తీగలు, స్థంబాల వద్దకు వెళ్లవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్‌పీ శ్రీనివాస్, సూర్యాపేట రూరల్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి: చైర్మన్




***ఆలేరు, జూలై 27, ప్రభాతవార్త:***

మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగే ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య కోరారు. గురువారం రోజున స్థానిక చైర్మన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ యువతి, యువకులకు, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తన సొంత నిధులతో డ్రైవింగ్ లైసెన్స్‌లు లేనివారికి డ్రైవింగ్ వచ్చి 18 సంవత్సరాలు పైబడిన వాల్లు ఎస్ఎస్‌సీ మెమో, ఆధార్‌కార్డు, పాస్ పోటోలు, పాన్‌కార్డు జిరాక్స్‌లతో హాజరుకావాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేస్, గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, మహేందర్ అన్న, యువసేన అద్యక్షులు జూకంటి వెంకటేస్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

***ఆలేరు, జూలై 27, ప్రభాతవార్త:***



గత కొద్ది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీను బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా బారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరు కూడా దాటే ప్రయత్నం చేయరాదని ఎస్ఐ ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దులు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్ల కింద, వాగుల వద్ద ఉండవద్దని సూచించారు. ఏమైనా ఇబ్బంది కలిగితే వెంటనే 100కి డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రైతులు మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని, పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## పర్యావరణాన్ని పెంపొందించుకోవాలి

***హాలియా, ప్రభాతవార్త. జూలై 27:***



పర్యావరణాన్ని పెంపొందించుకొని మానవాళి అభివృద్దికి తోడ్పడాలని బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలం ముక్కమాల గ్రామంలో బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో పండ్ల మొక్కలు, జ్యూట్ బ్యాంగులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ గోన నరేందర్‌రావు, పౌండేషన్ కోఅర్డినేటర్ లింగయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కిసాన్ సమృద్ధి కేంద్రానలు సద్వినియోగం చేసుకోవాలి

***హాలియా, ప్రభాతవార్త. జూలై 27:***

రైతులు ప్రధాని మోదీ జాతికి అంకితం చేసిన 1.25 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ రిక్కల ఇంద్రసేనారెడ్డి రైతులను కోరారు. గురువారం హాలియాలో కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సూచన మేరకు రిక్కల అచ్చిరెడ్డి ఫర్టిలైజర్స్‌లో ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ స్క్రీన్‌ను రైతులతో కలిసి వీక్షించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చల్లమల్ల వెంకట్‌రెడ్డి, కొత్తపల్లి పీఏసీఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు , హాలియా పట్టణ పర్టిలైజర్స్ ఓనర్స్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిడూగెం గ్రామంలో గండిపడిన బునాది కాలువ

### రుద్రవెళ్లిలో మూసీ వంతెనను పరిశీలిస్తున్న ఎన్ఎన్ఆర్ఎఫ్ అధికారులు

***బీబీనగర్, జూలై 27 ప్రభాతవార్త***



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలోని రాయరావుపేట, జైనపల్లి, కొండమడుగు, మక్తా అనంతారం రగామాల్లోని చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. లక్ష్మీదేవిగూడెం గ్రామంలో గల బునాదిగాని కాలువకు గండి పడి గ్రామంలోని ఇండ్ల నుంచి వరద నీరు పారుతుంది. మండంలోని రుద్రవెల్లి గ్రామంలో మూసీ వాగును అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా స్పందించి సహాయం చేయాలని సూచించారు. పోచంపల్లి, బీబీనగర్ మండలాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండలంలోని రావిపహాడ్ వద్ద చిన్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో భువనగిరి, బీబీనగర్ మధ్య రాకపోకలు బందయ్యాయి.

## చెక్ డ్యాం నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్

***మాడ్గులపల్లి, జులై 27 ప్రభాతవార్త***

మండలంలోని ఆగామోత్కూర్ చెక్ డ్యాం నిర్మాణంలో నాణ్యత లోపించిన కారణంగా అకాల వర్షాలకు కట్ట తెగిపోవడం జరిగిందని, తూములు ఉన్నచోట బలంగా రాళ్లు, మట్టితో కట్టను నిర్మించకపోవడం వలన వర్షాలు వచ్చినప్పుడు కట్టతెగిపోవడం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. గురువారం సిపిఎం నాయకులతోకలిసి చెక్ డ్యాంను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిస్థితి ఇదేవిధంగా ఉంటే పైనుంచి వచ్చే తాడికికి కట్ట అనేకచోట్ల తెగిపోయే ప్రమాదం పొంచి ఉందని దీంతో చెక్ డ్యాం పక్కన ఉన్న రైతులు ఇబ్బందులు పడుతారన్నారు. ఇప్పటికైనా నాణ్యత ప్రమాణాలతో రాళ్లు, మట్టితో గండి పూడ్చి భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా గతు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను, గ్రామశాఖ నాయకులు వెంకన్న, బంటు సైదులు, లక్ష్మయ్య, వెంకన్న, శంకర్, బంటు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పేద బిడ్డల పెళ్లిళ్లలకు పెద్దన్న కేసీఆర్



***హాలియా, ప్రభాతవార్త. జూలై 27:***

పేద అడబిడ్డల పెళ్లిళ్లలకు పెద్దన్న సీఎం కేసీఅర్ అని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం అనుముల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్దిదారులకు హాలియాలోని ఎమ్మెలేయ క్యాంపు కార్యాలయంలో ఒక్కోక్కరికి 1,00,116 రూపాయల చొప్పున కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథఖాలను ప్రవేశపెట్టిందన్నారు. అదే విధంగా 6 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సుమారు 6,60,500 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపాల్ చైర్మన్ సలహాదారులు వెంపటి శంకరయ్య, తహసీల్దార్ మంగా, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, ఎన్నమల్ల సత్యం, దొరేపల్లి వెంకన్న, పోషం శ్రీనివాస్, సురభి రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, బిళ్లకంటి ప్రీను, నాగరాజు, సమీనాఅన్వరుద్దీన్, రామలింగయ్య, పంగా లక్ష్మణ్, దుండిగల శ్రీను, బుర్రి మొగులయ్య, రెడ్డిపల్లి జానకిరాములు, గార్లపాటి ఎల్లయ్య, అఖల్ తదితరులు పాల్గొన్నారు.

## శారాజీపేట ప్రజలను అప్రమత్తం చేసిన సీఐ

**ఆలేరు, జూలై 27, ప్రభాతవార్త:** ఆలేరులోని శారాజిపేట గ్రామంలో అడ్లూరి చెరువు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో ఆలేరు జీడికల్ మధ్య రాకపోకలు బందు అవడంతో సీఐ సురేందర్‌రెడ్డి వరదలు తీవ్రతను పర్యవేక్షించి ప్రజలకు తగు జాగ్రత్తలు చెప్పారు. ఆలేరు జీడికల్ మధ్యలోని రోడ్ డ్యాం దగ్గర రోడ్డుకు ఇరువైపులా బారీ క్రేడ్లను ఏసీపీ సైదులు, డీసీపీ రాజేష్ చంద్రర్, ట్రైనీ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ ఏర్పాటు చేసి అటు వైపుగా వెళ్లే వాహనాలను దారి మళ్లించి జనగాం నుండి వెళ్లేలా చేశారు. వీరితో పాటు గుట్ట ట్రాపిక్ రూరల్ సీఐలు లింగయ్య, ఆలేరు ఎస్ఐ వెంకటశ్రీను, ట్రాపిక్ ఎస్ఐ మహేస్, సర్పంచ్ పద్మ పర్వతాలు, సెక్రెటరీ స్వప్న పాల్గొన్నారు.

## జీవో 46ను రద్దు చేయాలి

***మునగాల, జూలై 27 ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ నియామకాల్లో కొత్త_గా తీసుకువచ్చిన జీవో 46ను రద్దు చేసి గ్రామీణ ప్రాంత పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ హైద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల వారికి 53 శాతం రిజర్వేషన్ కల్పించి మిగతా జిల్లాల వారికి 47 శాతం కేటాయించడంతో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు, ప్రస్తుత కానిస్టేబుల్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని కష్టపడి చదివి ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించి దేహదారుడ్య, రాత పరీక్షలు రాసి కటాఫ్ మార్కులు, తుది జాబితా కోసం ఎదురుచూస్తున్న సమయంలో గతంలో కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడం వలన ఈ ప్రక్రియ ఆలస్యం అవుతున్న సందర్భంలో ఈ జీవో 46 విషయం సాధారణ పరిపాలన శాఖ పరిధిలో ఉండడం వలన ప్రభుత్వమే గ్రామీణ ప్రాంత పోలీస్ అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా జీవోను రద్దు చేసి రాష్ట్రమంతటా పాత పద్దతిలోనే కొనసాగించి కానిస్టేబుల్ నియామకాలు చేపట్టి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

***నడిగూడెం, జూలై 27 ప్రభాతవార్త***

వాతావరణంలో మార్పుతో నీటి, ఆహార సంబంధిత, కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని త్రిపురవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. అత్యవసర సహాయానికి 040 - 24651119 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. గర్భిణీలు అత్యవసర పరిస్థితుల్లో 102 వాహనాన్ని సంప్రదించవచ్చన్నారు. నీళ్ల విరేచనాలు అయ్యే వారు ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి ఓఆర్ఎస్‌ను ఉపయోగించుకోవాలన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కిరోసిన్, మడ్ ఆయిల్ ఉపయోగిస్తే దోమలు పుట్టకుండా నివారించవచ్చన్నారు. తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన వారు 14416 ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే విధానాన్ని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ, పద్మావతి, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులందరు క్షేత్రస్థాయి పర్యటనలో ఉండాలి

**లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెంచాలి**

**రెండు రోజులు ప్రయాణాలు రద్దు చేసుకోండి**

**రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**



*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

జిల్లాలో గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం నిబద్ధతతో కలిసి పనిచేస్తూ పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న కుండపోత వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో మళ్ళీ రెండు రోజుల్లో 40 సెంటి మీటర్లతో భారీ వర్షాలు పడనున్నాయని ఆదిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో శిథిలా భవనాలు, పాఠశాలను ఇప్పటికే గుర్తించా మని ప్రజలను, విద్యార్థులను భవనాల వద్దకు వెళ్ళకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా కాల్వల వద్ద నీటి ఉధృతి ఎక్కువగా ఉంటున్నందున బారికేట్స్ ఏర్పాటు చేసి పోలీసులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మట్టితో ఉన్న పాత ఇండ్లు తడిసి ఉన్నందున అట్టి కుటుంబాలకు పక్క భవనాలలో తరలించాలని మున్సిపల్, జి.పి. అధికారులను ఆదేశించారు. ప్రయాణికులు ప్రయాణాలు రెండు రోజులు పెట్టుకోవద్దని సూచించారు. విద్యుత్ విషయంలో ప్రజలకు పూర్తి స్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. నిండిన చెరువులలో నీరు వెంటనే కిందికి వదళాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్, ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్, మెడికల్ శాఖలు తదితర అనుబంధ శాఖలు నిబద్ధతతో కలిసి పని చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కర్ణన్, స్థానిక ఎమ్మెల్యే కంచర్లభూపాల్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అధనపు కలెక్టర్‌లు కుష్బూగుప్తా, శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులను క్రమబద్ధీకరించాలి

**-రిటైర్డ్ ఏ.ఏ.ఎస్ చొల్లేటి ప్రభాకర్**

*నల్లగొండటౌన్ జూలై 27 ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా గత 22 రోజులుగా గ్రామ పంచాయితీ కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం వారిపట్ల సానుకూలంగా స్పందించాలని రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని స్థానిక నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్‌భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ గత 22 రోజులుగా 12,700 మంది గ్రామ పంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న మూలంగా గ్రామాలలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రభుత్వం స్పందించి వారిని చర్చలకుపిలవాలన్నారు. సుప్రీంకోర్టు నిబంధ నల ప్రకారం వారు చేస్తున్న పనికి తగ్గట్లుగా వేతనం ఇవ్వాలని కోరుతున్నారన్నారు. మల్టీపర్పస్‌పేరుతో కార్మికులను ఇష్టారాజ్యంగా వాడుకోవడం రాజ్యాంగ నియమ నిబంధనలకు వ్యతి రేకమన్నారు. గ్రామ స్వరాజ్యం వెల్లి విరియాలంటే గ్రామ పంచాయితీ కార్మికులను అకున చేర్చుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వారిని పర్మనెంట్ చేసి బాధ్యతాయుతమైన ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్ల అయిన కార్మికులు, సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి, ప్రత్యేక బడ్జెట్ కేటాయిం చాలని, ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాల ని, పిఆర్‌సీలో నిర్ణయించిన ప్రకారం నెలకు రూ.19వేల వేతనం చెల్లించాలన్నారు. జివో 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. విధి నిర్వహణలో



మరణించిన వారి కుటుంబాలకు రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. 8 గంటల పనిదినాలు అమలు చేయాలన్నారు. పండుగ సెలవులు, వారాంతపు సెలవులు, జాతీయ ఆర్జిత సెలవులు అమలు చేయాలన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.రిటైర్డ్ ఏఎస్. డబ్లు. కత్తుల శశాంక్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.వెంకులు, కుర్షిద్ మియా, తెలంగాణ విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పి.సైదులు, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందూరి సాగర్, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భిక్షపతి, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, ఉమారాణి, భూతం అరుణ, మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్, వృత్తిదారుల సంఘంజిల్లా కన్వీనర్ గంజి మురళి, బొంగరాల నర్సింహా, గాదె నరసింహా, కొండా వెంకన్న, పోలె సత్యనారాయణ, బొల్లు రవీందర్, ఒంటెపాక యాదగిరి, పరిపూర్ణచారి పాల్గొన్నారు.

# వార్డు అధికారులు స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ కమీషనర్ డాక్టర్ వి.రమణాచారి**

*నల్లగొండటౌన్ జూలై 27 ప్రభాతవార్త*

నల్లగొండ పట్టణంలో గత వారంరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వార్డు అధికారులు స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ డా.కె.వి.రమణాచారి సూచించారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు అధికారులు, మెప్మాసిబ్బంది స్థానికంగా ఉంటూ వారి పరిధిలో వర్షాలు, వరదల వలన కలిగే ఇబ్బందులను ఎప్పటికప్పుడు గుర్తించి సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో వరదనీరు వచ్చినా, శిధిలావస్థలో ఉన్న భవనాలు ప్రమాదకరంగా ఉన్నా వెంటనే టౌన్‌ప్లానింగ్ అధికారులకు సమాచారం అందించి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. మరో రెండు రోజులుపాటు వర్షాలు ఉన్న నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూం టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చైతన్యం చేయాలన్నారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉన్నందున వీధులకు వచ్చిన ట్రాక్టర్లకు చెత్తనందించాలని సూచించారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా ఇంటింటికి చెట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ప్రతిరోజు 8వార్డుల చొప్పున స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరుగుతున్నందున ఆ చెట్లను నాటి వాటిని సంరక్షించుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎంసీ సయ్యద్ ముసబ్ అహ్మద్, టౌన్ ప్లానింగ్ అధికారి నాగిరెడ్డి, డీఈ వెంకన్న, ఏఈ రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులున్నారు.






## నల్లగొండ వార్త

# గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెతో వాటర్ మ్యాన్‌ల మారిన పాల్వాయి గ్రామ సర్పంచ్

*గుర్రంపోడ్, జులై 27, ప్రభాతవార్త :*



గుర్రంపోడ్ మండల కేంద్ర పరిధిలో గల పాల్వాయి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె కారణంగా గ్రామ పంచాయతీలో గల పలు రకాల పనులు కుంటుపడినాయి. గ్రామ ప్రజలకు మంచినీటి సరపరడ సరిగ్గా అందకపోవడంతో గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి తానే వాటర్ మ్యాన్ అవతారం ఎత్తవలసి వచ్చింది. ప్రస్తుతం వర్షాల కారణంగా ఎక్కడ చెత్త అక్కడ ఉండడం వల్ల గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడవలసి వస్తాదేమో అని వాపోయారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు పరిష్కార మార్గం చూపిస్తే వారు తమ విధులలో చేరి వ్యాధులు రాకుండా గ్రామాలను శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతారని తెలియజేశారు.

# జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని

**.....పోస్ట్‌కార్డు ఉద్యమం**

*దేవరకొండ,27జులై,ప్రభాతవార్త:*



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టియుడబ్ల్యూజె ఐజియు పిలుపుమేరకు గురువారం ఆ సంఘం దేవరకొండ డివిజన్ ఇంచార్జ్ గాద గిరిధర్ ఆధ్వర్యంలో దేవరకొండ జర్నలిస్టు యూనియన్ సభ్యులు పట్టణంలో స్థానిక పోస్టాఫీస్ కార్యాలయంలో సిఎం కెసిఆర్‌కు నేరుగా ఉత్తరం రాసి పోస్టు చేశారు. ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు వచ్చిన తెలంగాణలో సరైన గుర్తింపు లభించలేదని అన్నారు.అనారోగ్య కారణంగా మరణిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని,అదేవిదంగా అన్ని రకాల వైద్య చికిత్స కోసం హెల్త్ కార్డులను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. అనేక సార్లు తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర గురించి కొనియాడిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పుడు జర్నలిస్టులను మర్చిపోయారని ఆవేధన వ్యక్తం చేశారు.వెంటనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సాయి, విశ్వనాథ్,కర్ణాకర్, శ్రీను, రమేష్, వినయ్, శ్రీను, కంబాలపల్లి శ్రీను, మణి, లింగం,సైదులు, ఉన్నారు.

# మహమ్మద్ యూసుఫ్ జానీని శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేదాస్ శ్రీధర్



**కేతేపల్లి, జులై 27, ప్రభాతవార్త**: కేతేపల్లి మండల కేంద్రంలోని మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ యూసుఫ్ జానీ జన్మదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదాస్ శ్రీధర్ శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ గుణగంటి రాజుగౌడ్, నకిరేకల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి సైదులు, నకిరేకల్ టౌన్ ఓబిసి సెల్ నాయకులు సమ్మెట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి - ఎమ్మార్వో

నార్కట్‌పల్లి, జూలై 27 (ప్రభాతవార్త)

రాష్ట్రమంతటా కురుస్తున్న భారీ వర్షాలతో చిన్న చిన్న చెరువులు నిండుకుండల్లా మారాయని, ఏ సమయంలోనైనా నీటి ప్రవాహాలు పెరిగే అవకాశమున్నందున మండలంలోని అన్ని గ్రామాలలో కూడా అధికారులు అప్రమత్తంగా ఉండి సమయానుసారంగా చర్యలు చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని నార్కట్‌పల్లి మండల తహశీల్దార్ సైదులు అన్నారు. మండలంలోని చిన్నతుమ్మలగూడెం చెరువు అలుగు పోస్తుండడంతో గురువారం ఆయన స్వయంగా గ్రామంలోని చెరువు వద్దకు వెళ్లి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్‌పల్లి నుండి అమ్మనబోలు వెళ్ళే మార్గంలో చెరువు అలుగు పోతున్నందున వాహనదారులు మరియు గ్రామస్తులు ఆ మార్గంలో వెళ్ళే టప్పుడు జాగ్రత్త వహించాలని కోరారు. అదే విధంగా లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి వారికి ముందస్తుగా సూచనలు అందజేయాలని తెలిపారు. అన్ని గ్రామాలలో కూడా ప్రజలు ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని



అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ అలర్ట్‌గా ఉండి ఎక్కడా ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా నార్కట్‌పల్లి నుండి అమ్మనబోలు వెళ్ళే మార్గంలో ప్రయాణికులు ఆగి చూసి వెళ్ళాలని కోరారు.

# కిసాన్ సమృద్ధి కేంద్రాలతో రైతులకు ఎంతో మేలు

చిట్యాల, జూలై 27 (ప్రభాతవార్త)

కిసాన్ సమృద్ధి కేంద్రాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ అన్నారు. రసాయనాలు, ఎరువుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 600 కిసాన్ సమృద్ధి కేంద్రాలను రాజస్థాన్ రాష్ట్రంలో గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీలోని మన గ్రోమోర్ కేంద్రంలో పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలపై ప్రధాని మోదీ, కిసాన్ పథకాల గురించి ప్రత్యక్ష ప్రసంగాన్ని ఆయన బిజెపి నాయకులు, రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం దేశంలోని రైతుల అవసరాలను తీరుస్తుందన్నారు. మట్టి, విత్తనాలు, ఎరువుల కోసం పరీక్షా సౌకర్యాలతో సహా వ్యవసాయ ఇన్‌పుట్‌లను సబ్సిడీపై అందజేస్తుందని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించేందుకు రైతులు అన్ని విధాలుగా ఆర్థికంగా ఎదిగేందుకు కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఎంతగానో దోహద పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మైల నర్సింహ, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహాగౌడ్, పట్టణ కార్యదర్శి గంజి గోవర్ధన్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, నాయకులు చికిలంమెట్ల అశోక్, జిట్ట కృష్ణ, ఇమ్మడి విజయ్, పీక వెంకన్న, గ్రోమోర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

## ఆయన అడుగుజాడల్లో ప్రజాప్రతినిధులు

నార్కట్‌పల్లి, జూలై 27 (ప్రభాతవార్త)


రాష్ట్రంలో పేద ప్రజలకు ఆపత్కాలంలో ఆదుకునే ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన అడుగుజాడల్లోనే నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య నిత్యం ప్రజా సేవకే అంకితమై వారికి అందుబాటులో ఉండి ముఖ్యమంత్రికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్నారని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. పేదరికంతో అనారోగ్యానికి సరైన చికిత్స చేయించుకోలేక బాధపడుతున్న నార్కట్పల్లి మండలం ఐరవాణి గ్రామానికి చెందిన లక్ష్మమ్మకు ముఖ్యమంత్రి మంజూరు చేసిన లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును స్వయంగా నిమ్స్ ఆస్పత్రికి వెళ్ళి అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి



సహకారంతో నియోజకవర్గ ప్రజల ప్రాణాలకు విలువిచ్చి వారి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాని, ప్రాణాపాయ స్థితిలో ఉండి వైద్య ఖర్చులు చెల్లించలేని పరిస్థితుల్లో పేద ప్రజల కోసం అండగా నిలుస్తానని ఆయన అన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండ చర్యలు తీసుకోవాలి : దైద రవీందర్

నకిరేకల్, జూలై 27 (ప్రభాతవార్త :



వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్, కమీషనర్‌లు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లోని పలు వీధులలో గురువారం ఆయన పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎడతెరపిలేని వర్షాలతో పట్టణంలో ప్రతి వార్డులో మట్టి ఇంటి గోడలు తడిసి ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. డ్రైనేజీల పూడికలు తీయించి వరదనీరు సాఫీగా వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నేపథ్యంలో అన్ని వార్డులలో బ్లీచింగ్ చల్లించి స్వచ్ఛమైన మంచినీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవిక, యూసుఫ్, రాజశేఖర్, సతీష్, జావాజి, మహేష్, నక్షత్, ముత్తయ్య, వెంకటేష్, సురేష్, ప్రభు, సాయి, కృష్ణ, కలమ్మ, వెంకటమ్మ, రామస్వామి తదితరులు ఉన్నారు.

# సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

నకిరేకల్, జూలై 27 (ప్రభాతవార్త :



నకిరేకల్‌లో సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతూ సూర్యాపేటలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి గురువారం న్యాయ వాదుల సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి మాట్లాడుతూ నకిరేకల్ ప్రాంతంలో సీనియర్ సివిల్ జడ్జి ఏర్పాటు చేయడం వలన కోర్టు పరిధిలో ఉన్న చివరి గ్రామాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో న్యాయవాదులు హాఫీజ్, విజయ్ తదితరులు ఉన్నారు.

# కిసాన్ సమృద్ధి కేంద్రాల ఏర్పాటు పట్ల హర్షం

నకిరేకల్, జూలై 27 (ప్రభాతవార్త :

ప్రధానమంత్రి నరేంద్రమోడి 1.25లక్షల ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల బిజెపి నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర రసాయనాల, ఎరువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని సాయికృష్ణ ట్రేడర్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి నాయకులు రైతులతో కలిసి పాల్గొన్నారు.




# రామస్వామి మృతికి మండలి చైర్మన్, ఎమ్మెల్యే నివాళి

చిట్యాల రూరల్, జూలై 27 (ప్రభాతవార్త



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన మందుగుల రామస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు ఆ గ్రామంలోని రామస్వామి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. వారి వెంట మాజీ ఎంపిటిసి పోలగోని సాయ్వామి, జనపాల శ్రీనివాస్, వేముల లింగయ్య, మర్రి రమేష్, మర్రి అశోక్ తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక హెల్ప్‌లైన్ ప్రారంభం

చిట్యాల, జూలై 27 (ప్రభాతవార్త

రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ మేనేజర్ నూర్జహాన్ తెలిపారు. భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించరాదని, ముంపు ప్రాంతాలు, వరదలు వచ్చే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని కోరారు. అధిక వర్షాల వలన, ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 98667 55927 ఫోన్ ద్వారా, వాట్సప్ ద్వారా తెలియజేస్తే సత్వర పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్.ఐ శ్రీకాంత్ గౌడ్

**కేతేపల్లి, జులై 27, ప్రభాతవార్త:**



గత కొద్ది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేతేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరు కూడా దాటే ప్రయత్నం చేయరాదని ఎస్సై ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్ళలో, చెట్ల కింద, వాగుల వద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్‌చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వాగుల్లో చేపల వేటకు వెళ్ళకూడదని, వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల ప్రక్కన వున్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# ముంచెత్తిన వరద


అర్వపల్లిలోని మండల పశు వైద్యశాలలో..


మోతె సంగమేశ్వర ఆలయంలోకి చేరిన వరద నీటి దృశ్యం


ఉర్లుగొండ - నర్సింహాపురం బ్రిడ్జిపై ప్రవహిస్తున్న వరద నీటి దృశ్యం



వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు


లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి


వరద నీరు ప్రవాహాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్


బక్కమంతులగూడెం చెరువు అలుగు పోస్తున్న దృశ్యం


చనుపల్లిలో వైకుంఠదామం మునిగిన దృశ్యం


మోతె మండలంలో నీట మునిగిన పైర్ల దృశ్యం


జల దిగ్బంధనంలో గ్రామపంచాయితీ కార్యాలయ భవనం

మొదటి పేజీ తరువాయి

చర్యలు చేపట్టారు. సూర్యాపేట పట్టణంలోని 19వ వార్డు భగత్‌సింగ్ నగర్‌లో లోతట్టు ప్రాంతాలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి పరిశీలించారు. నీటి మళ్లింపు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఎన్‌టిఆర్ పార్కు వద్ద గుంతలతో నిండిన రోడ్డును పరిశీలించి మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఇదిలా ఉండగా మోతె మండలంలోని కూడలి గ్రామంలో సంగమేశ్వర దేవాలయం చుట్టూ వరద నీరు చేరింది. ఖమ్మం - వరంగల్ జిల్లాల నుండి ఒక్కసారిగా వచ్చిన వరద ఆలయం చుట్టూ చేరింది. జలదిగ్భంధనంలో ఆలయం ఉండిపోయింది. గత రెండు దశాబ్దాల తరువాత తిరిగి ఆలయంలోకి వరద నీరు వచ్చిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఉర్లుగొండ - నర్సింహాపురం వెళ్లే రహదారిపై ఉన్న బ్రిడ్జి మునిగిపోయింది. సదరు బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తుండడంతో 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి కనపడని పరిస్థితి నెలకొంది.

పంట పొలాలపై నీ ... ప్రవహిస్తుండడంతో ... కొట్టుకుపోయాయి. వరద ఉద్రుతికి వత్తి పైర్లు దెబ్బతిన్నాయి. వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లు కొట్టుకుపోయాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మునిగాయి. పలు చోట చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. విద్యుత్ పునరుద్దరణ చర్యలు చేపట్టారు. చిలుకూరు గ్రామంలో గజ్జి భిక్షం ఇంటి గోడ వర్షాలకు నానిపోయి కూలింది. ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. నడిగూడెం మండలంలోని తెల్లబెల్లి గ్రామపంచాయితీ కార్యాలయం జలదిగ్బంధనంలో ఉండిపోయింది. రత్నవరం గ్రామ వెలుపల అలుగు నీరు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో ముందు జాగ్రత్తగా సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం, చౌటపల్లి చెరువులు అలుగు పోస్తున్నాయి.

మండలంలోని చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయి. రెండు చెరువులు అలుగు పోస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలోని వైకుంఠదామంలోకి వరద నీరు చేరింది. ఆత్మకూరు(ఎస్) మండలం పాతర్లపహాడ్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సందర్శించారు. చేంబుని చెరువు వరద వస్తుండడంతో వరద ప్రవాహంతో ప్రజలు ఇబ్బందులకు గురవడంతో జరిగిన నష్టాన్ని ఆయన పరిశీలించారు. గ్రామంలో మూడు ఇళ్లు కూలిపోయినట్లు కలెక్టర్ గుర్తించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఫీడర్ ఛానెల్‌పై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మందులను పంపిణీ చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. గ్రామంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి నివేదిక పంపాలని సూచించారు. నాగారం మండలం లక్ష్మాపురం ప్రాథమిక పాఠశాల గోడపై చెట్లు కూలడంతో గోడ కూలిపోయింది. వర్షపు నీరు పాఠశాల ఆవరణలోకి చేరింది. దంతాలపల్లి ప్రధాన రహదారి గుండ్లసింగారం బ్రిడ్జి పూర్తిగా ధ్వంసమైంది. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అర్వపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలోకి వరద నీరు చేరింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అర్వపల్లి పశు వైద్యశాల ఆవరణలోకి వరద నీరు చేరింది. అధికారులు నీటి మళ్లింపు చర్యలు చేపట్టారు. జిల్లాలోని పలు మండలాల్లో వరద ముంచెత్తుతుంది. వర్షపాతం కూడా ఆశించిన స్థాయిలో నమోదైంది. ఈ నెల 26వ తేదీ ఉదయం 8:30 గంటల నుండి 27వ తేదీ ఉదయం 6 గంటల వరకు సూర్యాపేట జిల్లాలో 1324.6 మి.మీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా తిరుమలగిరి మండలంలో 159.8 మి.మీ, నాగారం మండలంలో 148.0 మి.మీ, నూతనకల్ మండలంలో 127.5 మి.మీ, తుంగతుర్తి మండలంలో 119.3 మి.మీ, మద్దిరాలలో 112.7 మి.మీ వర్షపాతం నమోదైంది. మేళ్లచెరువు మండలంలో కేవలం 2.0 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది. భారీ వర్షాలతో ప్రభుత్వం నేడు కూడా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించింది. వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతుండడంతో ఈ నెల 26, 27న విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం 28న కూడా సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వర్షాలకు సూర్యాపేట పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవడంతో మున్సిపల్ అధికారులు జెసిబిల సహాయంతో నీటిని మళ్లించే ఏర్పాట్లు చేపట్టారు. కాగా తీ వ్ర వర్షాలకు గ్రామాల్లో వర్షపు నీరు నిలవడంతో పాటు చెత్త చెదారం పేరుకుపోయింది. పారిశుద్య కార్మికులు సమ్మెలో ఉండడంతో గ్రామాల్లో పనులు ముందుకు సాగడం లేదు. సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో కూలీలతో పనులు చేయించి కూలీ పైకం సర్పంచ్‌లే చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు లేకపోలేదు. సమస్యలను అధిగమించాలంటే గ్రామపంచాయితీ పారిశుద్య కార్మికుల అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేసేలా చూడాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు. లేని పక్షంలో ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో పారిశుద్య పనులు నిర్వహించాలంటే ఇబ్బందులు తలెత్తుతాయని వారంటున్నారు.

## జల దిగ్బంధంలో ఆత్మకూర్‌ఎస్ గ్రామాలు

### వర్షపు నీటితో పొంగిపొర్లుతున్న చెరువులు, కుంటలు

### రాకపోకలకు అంతరాయం

**ఆత్మకూర్‌ఎస్, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గ్రామాలు అతలాకుతలమవుతున్నాయి చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండి జలకల సంతరించుకుంది. బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు మండలంలోని పలు ప్రాంతాల్లో వరద నీటి ప్రవాహంతో జనజీవనం స్తంభించింది. మండలంలోని ఏపూర్ వద్ద గల బిక్కేరు వాగు బ్రిడ్జిపై సుమారు 6 పీట్లకుపైగా నీటి ప్రవాహం ఉండడంతో సూర్యాపేట నుండి ముకుందాపురం వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. ముక్కుడుదేవులపల్లి శివారు గుండ్ల సింగారం వద్ద బిక్కేరు బ్రిడ్జిపై నుండి నీటి ప్రవాహం ఉండడంతో సూర్యాపేట దంతాలపల్లి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శిదిలావస్థలో ఉన్న బ్రిడ్జి ఈ ప్రవాహానికి కూలే ప్రమాదం ఉంది. బ్రిడ్జి వెంట ఉన్న రోడ్డు సగానికి పైగా తెగిపోయింది. వరద తగ్గినా రాకపోకలు నలిచిపోయే అవకాశం ఉంది. మిడ్తనపల్లి వద్ద పాలేరుకు వేళ్లే బిక్కేరు వాగుపై నిర్మించిన బ్రిడ్జికి తాకేలా బారీగా నీటి ప్రవాహం సాగింది. నసీంపేట వద్ద ఇటీవల మంజూరైన బ్రిడ్జి నిర్మాణానికి వేసిన అప్రోచ్ రోడ్డు వరద నీటికి తెగిపోయింది. దాంతో ఆత్మకూర్ ఏపూర్ వూపు వేళ్లే గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆత్మకూర్ మండల కేంద్రంలో బియ్యంకుంట అలుగుపోసి నీటి ప్రవాహం దుబ్బగూడెం దళిత కాలనీలో ఇళ్లలోకి చేరాయి. ఇటీవల సీసీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్లు కల్వర్టులకు అవసరమైన మేరు గూనలు వేయకపోవడంతో నీటి ప్రవాహం రోడ్డుపై నుండి ఇళ్లలోకి చేరి జనజీవరానికి తీవ్ర ఇబ్బందులు కలిగించింది. పాతర్లపాడు వద్ద అయ్యవారికుంట చెరువు నిండి శంభుని చెరువుకు వచ్చే వరద నీటి కాలువ తెగడంతో నీటి ప్రవాహం గ్రామంలోని వీదుల వెంట ప్రవహించింది. ఇళ్లలోకి నీరు చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. పాతర్లపాడు శంభుని చెరువు నిండి అలుగుపోయగా గ్రామస్తులు వరద ప్రవాణి లెక్కచేయకుండా చాపల షికారు జోరుగా చేశారు. నిమ్మికళ్ల దండు మైసమ్మ వద్ద రహదారిపై చౌటచెరువు వెలుగు వేయడంతో రోడ్డుపైనే బాటసారిలు గ్రామస్తులు చాపల షికారు చేశారు. మండల కేంద్రంలో కురుస్తున్న వర్షాలకు అబ్బగాని లింగయ్య ఇల్లుపూర్తిగా కూలింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వ్యవసాయ పనులు స్తంభించిపోయాయి. ఇప్పటికే సాగుచేసిన పత్తి, వేరుశనగ, పెసర, మినుము, కంది పంటలు నీట మునిగాయి. వరి సాగు కోసం వేసిన నారు మడులు నీటి పాలయ్యాయి. వరద ప్రవాహాలకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు గాను మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు తాసిల్దార్ పుష్ప, ఎంపీడీఓ మల్సూన్‌నాయక్, ఎస్ఐ వెంకటరెడ్డి, మండల వ్యవసాయ అధికారి దివ్య, వివిధ శాఖల అధికారులు అత్యవసర సమావేశం నిర్వహించి తగిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి వరద ప్రాంతాలను సందర్శించారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలను పాతర్లపాడు వర్ద కాలవ తెగిన ప్రాంతాలు సూర్యాపేట ఇంచార్జి ఆర్డీఓ సూర్యనారాయణ సందర్శించి ఏర్పాట్లు చేయాలంటూ అధికారులను ఆదేశించారు. ఆర్డిఓ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు రామారావు, శ్రీకాంత్‌లు తగిన వర్ద కాలువను పూడ్చివేసి పనులు ప్రారంభించారు.













## మూసీ ప్రాజెక్టుకు భారీగా వరద

### 8గేట్లు 5ఫీట్ల మేర ఎత్తి నీటి విడుదల

**కేతేపల్లి, ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత పెద్దదైన మూసీ ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతుంది. హైదరాబాద్, భువనగిరి, ఆలేరు, జనగాం తదితర ప్రాంతాలలో భారీగా మెరిసిన వర్షానికి ప్రాజెక్టుకు వరద తాకిడి పెరిగింది. దాంతో ప్రాజెక్టు అధికారులు 8 క్రస్ట్ గేట్లను 5ఫీట్ల మేర లేపి నీటిని నదిలోకి వదులుతున్నారు. ప్రాజెక్టుకు వరద తాకిడి పెరగడంతో బుధవారం ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రాజెక్టును సందర్శించారు. నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ డి.వి రమేష్‌బాబు, ఎస్.ఈ శివధర్మతేజ, ఈఈ భద్రునాయక్, నల్లగొండ ఆర్‌డిఓ ఎన్.రవి, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఈఈ చంద్రశేఖర్, ఏఈలు ఉదయ్‌కుమార్ తదితరులు ఉన్నారు. ప్రాజెక్టు పరిస్థితి, నీటి విడుదల ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో తదితర వివరాలు డ్యామ్ అధికారులు, ఉన్నతాధికారులకు వివరించారు. ప్రాజెక్టు ప్రస్తుతం ఇన్‌ఫ్లో 25489 ఉండగా అవుట్‌ఫ్లో 25489 క్యూసెక్కులు గేట్ల ద్వారా 25207 క్యూసెక్కులను కుడి ఎడమ కాలువల ద్వారా 282 క్యూసెక్కులను మొత్తం 25489 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 645 అడుగులు కాగా 642.30 ఫీట్లు నీటి మట్టం ఉండేలా చూస్తున్నామని ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 4.46 టియంసి ఉండగా ప్రస్తుతం 3.89 టిఎంసిల నీటి నిల్వ ఉంటుందని డ్యామ్ అధికారులు వివరించారు.


వర్షపు నీటికి వరి నాట్లు వేసిన పొలం ఇసుక మేటలు






చెట్లు గోడపై కూలవడంతో కూలిన ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ

## వామ్మో.. వలిగొండ

- ఎడతెరపు లేని భారీ వర్షం
- భారీ వర్షానికి మల్లెపల్లి చెరువుకు గండి
- చెరువు వద్ద ప్రజలకు తీవ్ర ఆంక్షలు విధించిన ఏసీపీ మొగులయ్య
- రోడ్డుకు అడ్డంగా కూలిన భారీ వృక్షం
- రాకపోకలకు తీవ్రఅంతరాయం




**వలిగొండ, ప్రభాతవార్త :** ఇటీవల కాలంగా కురుస్తున్న భారీ వర్షానికి వలిగొండ పట్టణంలోని ప్రజలు అతలాకుతలం అయ్యారు.మండంలోని వెల్వర్తి -వలిగొండకు రాకపోకలు బంద్ అయ్యాయి. గోపరాజుపల్లి గ్రామంలో గాజుల మల్లయ్య ఇల్లు కూలడంతో ఆయన కుటుంబం వీదిన పడింది. అనేక గ్రామాలలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడి అంధకారంలో మునిగాయి. జన జీవనం స్థంభించి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం కొద్దిగా వర్షం తగ్గుముఖం పడడంతో ఊపిరి పీల్చుకున్నారు. తిరిగి రాత్రి వర్షం కురిస్తే ఏమి సంబవిస్తుందోనని ప్రజలు భయబ్రాంతులకు గురై వరణదేవా కరుణించు అని వేడుకుంటున్నారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని మల్లెపల్లి చెరువుకు భారీగా వరద నీరు చేరడంతో నిండు కుండలా మారి నీటి ప్రవాహం తట్టుకోలేక గురువారం తెగిపోవడం జరిగింది. ఇటీవలనే రైతులు వరినాట్లు వేసి ఉన్నారు. చెరువు తెగిపోవడంతో వందలాది ఎకరాలు వరదకు కొట్టుకుపోయి రైతులు నష్టపోయారు. రైతులతో పాటు మత్స్యకార్మికులు కూడా నష్టపోయారు. మూసీకి వరద ఉధృతి పెరగడంతో వలిగొండ మండలంలోని అన్ని చెరువులు పొంగి పొర్లుతున్నాయి. వలిగొండ చెరువు ఆలుగు కింద వందల ఎకరాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న ఏసీపీ మొగులయ్య సంఘటన ప్రదేశానికి చేరుకుని సందర్శించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రజలెవ్వరూ చెరువు వద్దకు రాకుండా ఆంక్షలు విధించారు. చెరువు తెగడంతో చాపలు పట్టుకునేందుకు ప్రజలు వెలుతుండగా పోలీసులు వారిని పట్టుకుని అక్కడి నుండి వెళ్ళాలని, చేపల వెటకు వెళ్లవద్దని హెచ్చరించారు. పోలీసు సిబ్బందిని నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.

### రోడ్డుకు అడ్డంగా కూలిన భారీ వృక్షం ..రాకపోకలకు తీవ్రఅంతరాయం

భారీ వర్షాలు ఈదురుగాలుల కారణంగా భువనగిరి వలిగొండ ప్రధాన రహదారి ప్రభుత్వ వెంకటేశ్వర జూనియర్ కళాశాల సమీపంలో భారీ వృక్షం కూలి రోడ్డుకు అడ్డం పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు రోడ్డు దిగి వెళ్ళసాగారు. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై పెంద్యాల ప్రభాకర్ జేసీబీ సహాయంతో వృక్షాన్ని తొలగించి రాకపోకలు కొనసాగించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం సంబవిస్తే 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.



# అనుమతులు లేని అసుపత్రులపై వైద్యాధికారుల అకస్మిక తనిఖీ..

## మూడు అసుపత్రులు, మూడు ల్యాబ్‌లు సీజ్..మరో మూడింటికి నోటీసులు

*మిర్యాలగూడ క్రైం,జూలై 28 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్‌కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన ప్రైవేట్ అసుపత్రులపై గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కొండల్‌రావు అధ్వర్యంలో అకస్మిక తనిఖీలు నిర్వహించారు. సేప్, కిన్నెర, అనిత అసుపత్రులను, మరో మూడు ల్యాబ్‌లను సీజ్ చేశారు. ఇటీవల వైద్యం పేరుతో ప్రైవేట్ అసుపత్రుల ప్రజల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని, అనుమతులు లేకుండానే అసుపత్రులు నిర్వహిస్తున్నారని అంటూ ఫిర్యాదులు వెల్లువెత్తిన నేపధ్యంలో తనిఖీలు నిర్వహించగా విస్తు గొలిపే నిజాలు బయటపడ్డాయి. అనంతరం పట్టణంలోని పలు ప్రైవేట్ అసుపత్రులను అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ కొందరు కనీస వసతులు, వైద్యుల వివరాలు లేకుండా మల్టీస్పెషాలిటీ అసుపత్రుల పేరుతో జనాన్ని దోచుకుంటున్నట్లు పేర్కొన్నారు. మా అసుపత్రిలో 24గంటలు వైద్య సదుపాయమని బోర్డులు ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు లేనట్లు గుర్తించి ల్యాబ్, ఐసియూ సీజ్ చేసినట్లు తెలిపారు. నిబంధనలు పాటించని డయాగ్నస్టిక్ సెంటర్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చారు. అనుమతులు పొంది అర్హులైన డాక్టర్ల చేత మాత్రమే అసుపత్రి నిర్వహించాలని, ఫీజుల పట్టిక ప్రదర్శించాలని కోరారు. ఇరుకు గదిలో ల్యాబ్ ఏర్పాటు చేయడంపై తీవ్రంగా





అగ్రహించారు. రెండు వారాల వ్యవధిలో పూర్తి అనుమతులు నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయకపోతే అసుపత్రిని సీజ్ చేస్తామని హెచ ్చరిం చారు. ఈ కా ర్యక్ర ్మ ం లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి, డిఈఎంఓ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

*మిర్యాలగూడ క్రైం, జూలై 28 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని 20వ వార్డులో నెల సమస్యలపై మున్సిపల్ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో గురువారం కమిషనర్ పూర్ణచందర్‌రావుకు వినతిపత్రంతో పాటు వార్డు సమస్యల చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, క్రికెటర్ జాని, మంత్రాల రుణాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు శరత్, వినయ్, ఫర్వేజ్‌ఖాన్, శేఖర్, ఇమ్రాన్, రామారావు, శివకుమార్, మొబైల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో పంచాయితీ కార్యదర్శి మృతి

*త్రిపురారం,27జూలై,ప్రభాతవార్త:*

త్రిపురారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ పంచాయితీ కార్యదర్శి రాచూరి వెంకటేశ్వర్లు (60) గుండెపోటుతో గురువారం మృతి చెందారు.మృతుడికి భార్య, కుమారుడు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌లోని ఆయన స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి పలువురు ప్రముఖులు, అధికారులు సంతాపం ప్రకటించారు. ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.సంతాపం తెలియజేసినవారిలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు బాస్కర్‌రావు, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్,నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, డివిజనల్ పంచాయితీ అధికారి ప్రతాప్‌నాయక్,ఎంపిడివోలు అలివేలు మంగమ్మ,దండా జితేందర్‌రెడ్డి,ఎంపిపి అనుముల పాండమ్మ,ఎంపిఓలు దూపాటి భిక్షంరాజు, వీరారెడ్డి, జిల్లా పంచాయితి అధికారి కార్యాలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కోట్యానాయక్, పంచాయితి కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడిరెక్క రాజేంద్ర ్కుమార్, సత్యప్రభ,తాటి శ్రీనివాస్,పలువురు కౌన్సిలర్లు, ఎంపిటిసి అం బటి రాము, సర్పంచులు అనుముల శ్రీని వాస్‌రెడ్డి, దాసరి అడవయ్య, బిఆర్ఎస్ ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, నాయకులు రామచంద్రయ్య, అనుముల శ్రీనివాస్‌రెడ్డి దోసపాటి శ్రీనివాస్, కోటేష్‌యాదవ్, చిలుముల శీను, పలువురు పంచాయితీ కార్యదర్శులు,తదితరులు ఉన్నారు.



# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*నూతనకల్ 27 ప్రభాతవార్త*

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెదనెమిల గ్రామ శివారులో 365 జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెదనెమిల గ్రామానికి చెందిన రాచకొండ విప్లవ(35) మరిపెడ బంగ్లా నుండి తన బైక్‌పై స్వగ్రామానికి వస్తున్నాడు. గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం వెనక నుండి ఢీకొట్టడంతో కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. రహదారిపై వెళ్తున్న స్థానికులు 100కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు అతని జేబులో ఉన్న ఆధార్ కార్డు ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

# రోడ్లపై నాటు వేసి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు

*శాలిగౌరారం 27 ప్రభాతవార్త*

మండలంలోని వంగమర్తి–చిత్తలూరు వెళ్లే మార్గంలో రోడ్లపై భారీ గుంతలు ఏర్పడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తుంగతుర్తి టిపిసిసి అధికార ప్రతినిధి జ్ఞానసుందర్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్లపై వరి నాట్లు వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం పడినప్పుడు రోడ్లపై గుంతలు చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. వెంటనే శిథిలమైన రోడ్లను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, కిషోర్, నాగయ్య, సురేష్, వెంకన్న, అనిల్, మమత, చంద్రశేఖర్, నరసింహారెడ్డి, గణేష్, సాయి, అఖిల్, ఆకాష్, సోమరాజు, రమేష్, బాలరాజు, శ్రీను, సతీష్, హరీష్, శ్రీకాంత్, రవి, సుధాకర్, రవి, పరమేష్, వినోద్, శ్రీను, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## వార్డు సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

*మిర్యాలగూడ క్రైం, జూలై 28 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని 20వ వార్డులో నెల సమస్యలపై మున్సిపల్ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో గురువారం కమిషనర్ పూర్ణచందర్‌రావుకు వినతిపత్రంతో పాటు వార్డు సమస్యల చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, క్రికెటర్ జాని, మంత్రాల రుణాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు శరత్, వినయ్, ఫర్వేజ్‌ఖాన్, శేఖర్, ఇమ్రాన్, రామారావు, శివకుమార్, మొబైల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వెంకటేశ్వర్లు(అర్‌వి) మృతి

*మిర్యాలగూడ క్రైం, జూలై 28 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని 27వ వార్డు శాంతినగర్‌కు చెందిన రాచూరి వెంకటేశ్వర్లు(59) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థలు పారివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో భోజనాన్ని ఏర్పాటు చేశారు. వారి వెంట కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అమృతం సత్యం, నరేష్, శివ, హరి, సైదులు, ఎండి షోయబ్‌లున్నారు.

## బజారయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

*పెన్‌పహాడ్, జూలై 27 ప్రభాతవార్త*



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దొ ంగరి బజారయ్య(భిక్షమయ్య) గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గురువారం దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజారయ్య మృతి కుటుంబంతో పాటు పార్టీకి తీరని లోటన్నారు. అంతకు ముందు గ్రామ మహిళలతో ముచ్చటించారు. సంతాపం తెలిపిన వారిలో సర ్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, గ్రామశాఖ అధ్యక్షులు జడ వీరయ్య, నాయకులు నిమ్మల రాజు, యారకల సైదయ్య, ఆర్తి శ్రీనివాస్, దొంగరి నాగయ్య, శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కార ్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించిన అధికారులు

**పెన్‌పహాడ్, జూలై 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న(సింగిరెడ్డిపాలెం) మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని మండల ప్రత్యేక అధికారి, సివిల్ సప్లయ్ డిఎం రాంపతితో పాటు మండల అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా విద్యార్థులకు అప్పటికప్పుడు వండిన భోజనాన్ని, వంటకాలను నాణ్యమైన భోజనాన్ని అందించి వ్యాధులకు గురి కాకుండా చూడాలని పాఠశాల యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా గ్రామంలోని మూసీ నదిని పరిశీలించి వరద ప్రవాహం అధికంగా ఉన్నందున మూసీలోకి ఎవరూ వెళ్లవద్దని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు సమావేశం నిర్వహించి గత ఐదు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపిడివో బాణాల శ్రీనివాస్, ఏంఈవో రవి, ఎంపీవో నరేష్, పిఆర్ఏఈ



గోపి, ఏవో కృష్ణ సందీప్, డాక్టర్ స్రవంతి, ఎపీఎం అజయ్, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ మైసయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వెంకమ్మ, అనిఫా, ఆర్ఐ మట్టయ్య, వివిధ శాఖల ఏఈలు లింగయ్య, శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌గా భాధ్యతలు స్వీకరించిన ప్రియాంక

**ప్రభాతవార్త, సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్)గా సిపెచ్. ప్రియాంక గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. అనంతరం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేశారు. మంత్రి జగదీష్‌రెడ్డి అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా



సమస్యల పరిష్కారంలో ఉత్సాహంగా పనిచేయాలని, విధుల నిర్వహణలో ప్రజల మెప్పు పొందాలని మంత్రి సూచించారు.

## విద్యార్థులు విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలి

**పెన్‌పహాడ్, జూలై 27 ప్రభాతవార్త**

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని చీదెళ్ల పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిసి బాలుర వసతి గృహంలో ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి



గృహాలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో సోమ్లానాయక్, సిబ్బంది బచ్చు లక్ష్మణ్, భూక్యా రవీందర్, ఒగ్గు సైదులు, ఒగ్గు వెంకన్న, నాయకులు సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలా ఆక్రమణన దారులపై అధికారులు చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట, జనవరి 27,ప్రభాతవార్త:**

నాలా ఆక్రమనదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సలిగంటి వీరేందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 16వ వార్డు తిరుమల నగర్ లో గల జాలు బావి మూసి కెనాల్ కింది భాగం నుంచి, ఖమ్మం పెట్రోల్ బంక్ నుంచి వచ్చే వర్షపు నీరు పుల్లారెడ్డి చెరువుకు వెళ్ళు నాలాను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి,కొన్ని వందల సంవత్సరాల నుంచి ఉన్నటువంటి నాలాను ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి చుట్టు ప్రహరీ కట్టారన్నారు.దానివలన వర్షపు నీరు వస్తే చెరువు లాగా మారి పైన ఉన్న వ్యవసాయదారులు వ్యవసాయం చేసుకోలేని పరిస్థితి దాపురించిందని తెలిపారు.వార్డు ప్రజలు కాలు బయటకు పెట్టలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్,ఆర్డీవో, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చి6నెలలు



కావస్తున్నప్పటికీ ఇంతవరకు నాలాకు హద్దులు పెట్టకుండా ఆక్రమాదారులపై చర్యలు కనీసం కూడా తీసుకోలేదని వాపోయారు.నాలా ఆక్రమణ వలన వర్షాకాలం వచ్చింది కాబట్టి నీళ్లు ఇండ్ల నుంచి పోతున్నాయని మంత్రి గారు చొరవ తీసుకొని నాలా ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజల తరపున కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తుంగతుర్తి 27 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రాంప్రసాద్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని వెంపటి, గొట్టిపర్తి, రావులపల్లి తదితర గ్రామాల్లోని చెరువుల వద్దకు వెళ్లి కట్టల నాణ్యత పరిస్థితిని పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు పురాతన ఇళ్లలో ఉండొద్దన్నారు. అలాంటి వారు పాఠశాలలో, పంచాయతీ భవనాల్లో వానలు తగ్గే వరకు ఉండాలన్నారు. విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దన్నారు. స్కూళ్లకు సెలవులు ఉండడంతో విద్యార్థులను బయటకు పంపొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే విఆర్ఏలు, పంచాయతీ కార్యద ర్శులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ రవిందర్‌రెడ్డి, వెంపటి గ్రామ సర్పంచ్ పద్మ సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ వెంకన్న, మాజీ సర్పంచ్ నాగయ్య, గ్రామస్తులు కె.వెంకన్న, మల్లయ్య, సుధాకర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**నూతనకల్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన వనం సైదులు వృత్తిరీత్యా సుతారి మేస్త్రీగా పనిచేస్తున్నాడు. రోజువారిగా తాను పని ముగించుకొని బుధవారం సుమారు రాత్రి 7 గంటల సమయంలో తన నివాసంలో స్నానం చేయడానికి వెళ్లి తన చొక్కా విడిచి దండెం తీగ మీద వేయడానికి పట్టుకోగా పక్కనే ఉన్న ఎర్త్ వైరు ఆ తీగకు ఆనుకోని ఒకసారిగా విద్యుత్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం తన సోదరుడు రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

# సూర్యాపేట వార్త

## సభ్యులందరూ ఐక్యతతో ఉండి వ్యాపార అభివృద్ధిలో రాణించాలి

**సూర్యాపేట టౌన్, ప్రభాతవార్త,**



గురువారం: నూతకంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరూ ఐక్యతతో ఉండి వ్యాపార అభివృద్ధిలో రాణించాలి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వి.వి.ఎన్ క్లేవ్ కమిటీ సభ్యులు మంత్రి జగదీష్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవగా వారిని మంత్రి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.వి.ఎన్ క్లేవ్ కమిటీ అధ్యక్షులు పలుపులేటీ వేణు, కన్నే శివయ్య, గంగ నాగార్జున రెడ్డి, అరే వేణుగోపాల్‌రెడ్డి, పవన్‌కుమార్, వేమారెడ్డి, వీరస్వామి, పూలన్‌దేవి తదితరులు పాల్గొన్నారు.

## యల్లావుల నాగరత్నం కుటుంబాన్ని పరామర్శించిన వట్టె జానయ్యయాదవ్

**పెన్‌పహాడ్, జూలై 27 ప్రభాతవార్త**



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన యల్లావుల నాగరత్నం గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ఆమె దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె మృతి కుటుంబానికి తీరని లోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అవుల అంజయ్య యాదవ్, వార్డు మెంబర్ కొమ్మనబోయిన నాగరాజు, లొడంగి వెంకటేశ్వర్లు, లొడంగి రవి, మామిడి ఉదయ్, మామిడి నవీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట**

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 22వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా గురువారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టి సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ వ్వర్లు మాట్లాడుతు ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జీవో 60 ప్రకారం వేతనాలు నెలకు రూ. 15600 ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పలువురు సిఐటియు నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్చలు జరిపి కారి ్మకులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లా నుండి పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచ ంద్ర, సిఐటియు నాయకులు రాంబాబు, కార్మికులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ప్రధాని నరేంద్రమోడీ

## -రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి విడుదల పట్ల హర్షం

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రధాని నరేంద్రమోడీ రైతు పక్షపాతి అని, బిజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వీ.ఎస్.ఎస్.ప్రభాకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భువనగిరి గంజ్‌లో ఎన్ఎఫ్‌సీఎల్‌పీఎంకేఎస్‌కే:ఎం/ఎస్ పొద్దుటూరి రాజేశ్వర్ ఫర్టిలైజర్ షాపు వద్ద కిసాన్ సమ్మాన్ నిధి విడుదల సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్‌లో కార్యకర్తలు రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నేడు 8.5 కోట్ల మంది రైతులకు 14వ విడత కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ.17వేల కోట్లు మోడీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అలాగే భారీ రైతాంగానికి ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చాలనే ఉద్దేశ్యంతో రూ.2236 సబ్సిడీ భరిస్తూ కేవలం రూ.267 ఒక యూరియా బస్తా, రూ.2422ల సబ్సిడీ భరిస్తూ కేవలం రూ.1,350లతో డీఏపీ బస్తా కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా శ్యాంసుందర్‌రావు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీ రూపంలో సాగు చేసే ప్రతి రైతుకు ఎకరాకు సరాసరి రూ.6వేలు అందిస్తుందని, అంతేగాక ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు కిసాన్ సమ్మాన్ పేరుతో సాలీనా రూ.6వేలు అందిస్తుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రైతులకు ఇచ్చే సబ్సిడీలు ఇవ్వడం మానివేయడమే గాకుండా కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం దేశవ్యాప్తంగా ఇచ్చే సబ్సిడీతో కూడిన వ్యవసాయ పరికరాలు స్కీం రాష్ట్రంలో అమలు కాకుండా అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. రైతు బంధు ఓట్లు కొల్లగొట్టడానికి ప్రవేశపెట్టినదని, భూస్వాములకు, పారిశ్రామిక వేత్తలకు దోచిపెట్టే స్కీం అని ఆయన



విమర్శించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వడంతో పాటు పండిన ప్రతి గింజ కొంటున్న మోడీ ప్రభుత్వానికి అండగా నిలివాలని రాబోయే ఎన్నికల్లో బిజేపీ గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాగార్జున ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు గంగిశెట్టి శ్రీకాంత్, సాంబశివరెడ్డి, లీలాప్రసాద్, షాపు యజమాని పొద్దుటూరి శ్రీనివాస్, పొద్దుటూరి ప్రశాంత్ అండ్ బ్రదర్స్, పబ్బతి నాగభూషణం ట్రేడర్స్ యజమాని పబ్బతి ప్రవీణ్, వాసవి ట్రేడర్స్ యజమాని రంగ కృష్ణ, రంగా చంద్రశేఖర్ ట్రేడర్స్ యజమాని రంగా ప్రవీణ్, మిల్లర్ల అసోసియేషన్ జిల్లా కోశాధికారి మార్త వెంకటేశ్వర్లు, భారతీయ జనతా పార్టీ రాఊష నాయకులు పోతంశెట్టి రవీందర్, నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ బీజేపీ మాయ దశరథ, పట్టణ బిజేపీ అధ్యక్షులు ఉమాశంకర్, పట్నం శ్రీనివాస్‌పటేల్, చందా మహేందర్‌గుప్తా, పిట్టల అశోక్, మహమూద్, చిట్టిపోలు శ్రీధర్, ఏ.లక్ష్మణ్, వేణు మాధవ్, వై.సంతోష్, వి.నగేష్, వి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్‌ను బ్లాక్ లిస్టులు పెట్టాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు పట్టణంలోని రిజిస్ట్రేషన్ ఆఫీసు పక్కన గల అనుమతి లేని వెంచర్ ఏర్పాటు చేయడంతో సుమారు 40 ఎకరాల వ్యవసాయ భూమి కిలోమీటర్ మేర వరద నీరు ప్రవహించి వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్ళే బాటలు మునిగిపోయిన విషయాన్ని స్థానిక బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంచర్ ప్రదేశానికి వచ్చి అనుమతి లేకుండా డీటీసీపీ నిబంధనలు పాటించకుండా వెంచర్‌లో మట్టి ఎత్తుగబోసి వరద నీరు పోకుండా సరైన కాలువలు ఏర్పాటు చేయనందున ఇక్కడ సుమారు ఒక కిలోమీటర్ మేర వరద నీరు నిలిచిపోయిందని, దీని వల్ల వ్యవసాయ బోర్లు కాలిపోయే ప్రమాదం కూడా ఉందని, రోడ్డు పక్కన ఉన్న నివాస గృహాలకు ప్రమాదం ఉందని తెలిపారు. తాత్కాలికంగా ఈ వరద నీరు పోవడానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇస్తూ ఈ అక్రమ వెంచర్ నిర్వాహకుడుకు నోటీసులు ఇచ్చి



ఈ వెంచర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. వెంచర్ సందర్శించిన వారిలో మున్సిపల్ అధికారి శ్రావణ్, బిజేపీ పట్టణ అధ్యక్షులు భయాన్ని రాజు, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, నాయకులు సజ్జనం మనోహర్, పంజాల శ్రీనివాస్, వెంకట్, ఇట్లు రెడ్డి, పోచం ఉపేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి హవిలిమల్లు, ఉయ్యాల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి, ప్రభాతవార్త :

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి సూచించారు. గురువారం ఆమె రాజాపేట మండలం రఘునాథపురం పొట్టిమర్రివాగు, చల్లూరు, బేగంపేట, రేణిగుంట వాగులను పరిశీలించారు. వాగుల వద్ద 24/7 నిరంతర గస్తీ ఉండాలని అధికారులను ఆదేశించారు. చెరువులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంటి నుండి బయటకు రాకూడదని, అత్యవసర సహాయం కోసం 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూం నెంబర్ 08685 293312, వాట్సాప్ నెంబర్ 9121147135లను



వినియోగించుకోవాలని కోరారు. గ్రామాలలో టామ్ టామ్ ద్వారా పాతబడిన ఇళ్ళలో, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో, నీటిని బాగా నానిన ఇళ్లలో ఎవ్వరిని ఉండనియ్యకుండా దగ్గరలో ఉన్న కమ్యూనిటీ హాల్, గ్రామపంచాయతీ భవనం, పాఠశాలల్లో, సురక్షిత ప్రాంతాలలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ఎలాంటి నష్టం జరగకుండా క్షేత్రస్థాయిలో అదికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తహసిల్దార్ రవికుమార్, పోలీసు అధికారులు ఉన్నారు.

## భువనగిరిలో అలుగుతొక్కుతున్న వడపర్తి కత్వ

భువనగిరి, ప్రభాతవార్త :

గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకుయాదాద్రి భువనగిరి జిల్లాలో వాగులు, వంకలు వరదలై పారుతుండగా చెరువుల, కుంటలలోకి వరద నీరు భారీగా చేరుకుని అలుగులు దూకుతున్నాయి. అలుగుల వద్ద కాలువల వద్ద చేపలు కొట్టుక వస్తున్నాయి. ప్రజలు వాటిని పట్టుకుని ఆనందాలు వ్యక్తచేస్తున్నారు. వడపర్తి కత్వలోకి భారీగా వరద నీరు రావడంతో కత్వ దూకి జలపాతం సందర్శకులను ఆకర్షిస్తుంది. కత్వ నుండి దూకుతున్న నీటిని భువనగిరి, బీబీ నగర్‌చెరువులోకి కాల్వల ద్వారా మళ్ళించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి గ్రామస్తులతో కలిసి గంగమ్మకు కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. వనపర్తి కత్వ అలుగు దూకుతుందని అని సమాచారం తెలుసుకున్న సందర్శకులు అక్కడికి వెళ్లి వీక్షించారు. భువనగిరి, బీబీనగర్, యాదగిరిగుట్ట, తుమ్మలగూడెం, వలిగొండ, భూధన్‌పోచంపల్లి, మోత్కూరు మండలాలోని చెరువులు, కుంటటలోకి భారీగా వరద చేరడంతో నిండుకుండలాగా ఉన్నాయి. యాదాద్రి జిల్లాలో ప్రవహిస్తున్న మూసి, చిన్న ఏరు, బిక్కేరు, రాస కాలువలు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. హైద్రాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు హుస్సేన్ సాగర్ నుండి దిగువకు విడుదల చేస్తున్న నీటితో మూసి ఉధృతంగా ప్రవహిస్తుంది. మూసి నది లెవెల్ బ్రిడ్జిలపై నుండి ప్రవహిస్తుండడంతో గ్రామాల లింకు తెగిపోయి రవాణా వ్యవస్థ స్థంభించింది. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# అధికారుల పరిరక్షణ లోపంతోనే చెరువులు తెగుతున్నాయి -ఎంపీటీసీ


తుర్కపల్లి ప్రభాతవార్త:



అధికారుల పరిరక్షణ లోపంతోనే చెరువులు తెగుతున్నాయని ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తుర్కపల్లి మండలంలో గోపాలపూర్ చెరువుకు గురువారం గండి పడడంతో అధికారులు చర్యలు చేపట్టారు. కానీ దీన్ని పట్టించుకున్న అధికారులు లేరు. దీనికి సంబంధించిన ఇరిగేషన్ అధికారులు ఎక్కడ ఉన్నారని అన్నారు. మడలంలో ఇలానే కొన్ని చెరువులు ప్రమాద దిశలో ఉన్నాయని, ఈ ఇరిగేషన్ అధికారులు ప్రతి ఒక్క ఊరిలో ఉన్నా చెరువును తనిఖీ చేసి మరమ్మత్తులు ఉంటే వెంటనే చెయ్యాలని అన్నారు. అన్ని సార్లు మండల సర్వసభ్య సమావేశంలో ఇరిగేషన్ అధికారి రాలేదని అన్నారు. ఇప్పటికైనా అదికారులు ప్రమాదంలో ఉన్న చెరువులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని అన్నారు.

# భారీ వర్షం వరద బీభత్సం

మోటకొండూరు ప్రభాతవార్త:



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండల కేంద్రంతోపాటు మండలంలోని చాడ, కొండాపురం, అమ్మనాబోలు, సికిందర్‌నగర్, కాటపల్లి గ్రామాలకు వెళ్ళే రహదారులలోని వాగులు కాలువట్టులలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది గురువారం ఉదయం రోడ్లకు ఇరువైపులా భారీ గేట్లను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టారు. చేరువుల దగ్గర కుంటలకు ప్రజలు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు.

## కులమతాలకు అతీతంగా పీర్ల పండుగ

మోటకొండూర్, ప్రభాతవార్త :



వారం రోజుల నుండి పీర్లను మసీదులో ప్రతిష్టించి గురువారం పీర్లను బయటకు తీసి హిందువులు, ముస్లీంలు కలిసి ఉత్సాహంగా ఊరేగించారు. పీర్లకు కుడుకలు, ఊదు, బెల్లం, పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. యువకులు, పెద్దలు అలవా ఆడుతూ సంతోషంగా పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో నేడు పీర్ల పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వీర్ల చెరువును పరిశీలించిన అధికారులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండల కేంద్రంలో అలుగు పోస్తున్న వీర్ల చెరవును చౌటుప్పల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ యాదగిరి, ఎస్ఐ నాగరాజు, మండల పంచాయతీ అధికారిని పద్మావతీ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు, మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువు, కుంటలు, వాగులు, వంకలు వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉన్నందున చేపల వేట చేయడం మంచిది కాదని, సెల్ఫీలు తీసుకోవడం ప్రమాదకరం అని హెచ్చరించారు.

# ఆయిల్ తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

*తుంగతుర్తి 27 ప్రభాతవార్త*

ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆయిల్ తోటలకు తెగుళ్లు సోకకుండా రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖ అధికారి స్రవంతి అన్నారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు వేసిన ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఆయిల్ ఫామ్ తోటలపై తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలని చెట్ల పాదుల్లో మొదలు చుట్టూ నీరు నిల్వ ఉన్నట్లయితే వెంటనే తొలగించాలని లేని యెడల చెట్లకు మొవ్వకుళ్లు తెగులు సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం కురిసే వర్షాల వల్ల గాలిలో అధిక తేమ ఉండడం వల్ల ఆకుపచ్చ తెగుళ్లు సోకే ప్రమాదం ఉందని అన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత చెట్లకు తెగుళ్లు సోకిన యెడల బావిస్టిన్ అనే తెగులు మందు లీటర్ నీటికి ఒక గ్రాము లామ్డా సహలోత్రి అనే పురుగు మందును ఒక లీటరు నీటికి ఒక మిల్లీ లీటర్ల చొప్పున కలిపి



ప్రతి 15 రోజులకు ఒకసారి పిచికారి చేయాలన్నారు. ఆమె వెంట పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్‌తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న చెరువులు, కుంటలు

## రాకపోకలకు అంతరాయం

*మోతె, జూలై 27, ప్రభాతవార్త:*

గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గ్రామాలలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గురువారం స్పెషల్ ఆఫీసర్ తిరుపతయ్య మండలంలోని కూడలి గ్రామంలోని బ్రిడ్జి వద్ద వరద ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని పాలేరు వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో కూడలి గ్రామంలోని సంగేశ్వర దేవాలయం చుట్టూ నీరు చేరింది. నీటి ప్రవాహం వల్ల వందల ఎకరాల్లో పంట పొలాలు పత్తి పంటలు నీట మునిగాయి. వరద తాకిడికి మోటర్లు, పైపులు, పెద్ద పెద్ద వృక్షాలు కొట్టుకుపోయాయి. అనేక విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు కూలిపోయాయి. నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడం వల్ల, కూడలి, నరసింహాపురం, రావికుంట తండా, తుమ్మగూడెం, నేరేడువాయి, తదితర గ్రామాల్లో వేల ఎకరాల్లో పంంట పొలాలు మునిగిపోయాయి. ఉర్లుగొండ నుండి నరసింహాపురం వెళ్లే



దారిలోని బ్రిడ్జిపై నుండి నీరు ప్రవహించడంతో సుమారుగా 10 గ్రామాలకు ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. స్పెషల్ ఆఫీసర్ తిరుపతయ్య వెంట తాసిల్దార్ యాదగిరి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఓ హరిసింగ్, సీఐ వీరరాఘవులు, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులుయాదవ్, కూడలి సర్పంచ్ పొనుగోటి నరసింహారావు, మండల నాయకులు మిక్కిలినేని సతీష్, మాజీ సర్పంచ్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులుగా ఎడతెరిపి లేని వానలు

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గంలో గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల గ్రామాలలో చెరువులు. కుంటలు నిండి అలుగు పోస్తున్నాయి. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కొన్ని గ్రామాల మధ్య రాకపోకలు నిలచిపోయాయి. నియోజకవర్గంలోని గ్రామాలల్లో ప్రతి చెరువులోకి ప్రవహిస్తున్న భారీ వరద నీటికి చెరువులు కుంటలు నిండి అలుగు పోస్తుండడంతో గురువారం తెల్లవారుజామున విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఎడతెరిపి లేని గాలి వానతో కొన్ని చోట్ల చెట్లు కూలాయి. కొన్ని పాత ఇండ్లు కూడా కూలిపోయాయి. రోడ్లపై నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో తాటిపాముల-తిరుమలగిరి, ఫణిగిరి-తుంగతుర్తికి రాకపోకలు నిలిచిపోయాయి. ఉదయం నుండి గురువారం రాత్రి వరకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఫణిగిరి తుంగతుర్తి, నాగారం మీదుగా తిరుమలగిరి-తాటిపాముల మొండ్రాయి మీదుగా ప్రయాణీకులు వెళ్లారు. పత్తిచెన్లలో నీరు నిలిచి ఉండడం వల్ల మరో రెండు రోజులు ఇలాగే వర్షాలు కురిసినట్లయితే పత్తిచేన్లు పాడైపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వేసిన పంట నష్టం వాటిల్లి కళ్లమందే పాడై పోతుంటే చేసేదేమి లేక రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఒకే రాత్రి ఇంత భారీ వర్షం కురిసి చెరువుల కుంటలు నిండడం ఎన్నడు చూడలేదని పలువురు రైతులు ప్రజలు చెప్పుతున్నారు. తిరుమలగిరి మండలంలో తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఏఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను టీంగా ఏర్పడి లోతట్టు ప్రాంతాలను నది



ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి అక్కడ చేపల వేటకు వెళ్లకూడదని చేపల వేటగాళ్లను వెళ్లగొట్టారు. లోతట్టు ప్రాంతాలలో ఉండి నీటి ప్రవాహానికి కొట్టుకపోయినట్లయితే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తహసీల్దార్ చెప్పారు. మండలం మొత్తం పరిశీలించి ఎవరికి ఏలావటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించారు.

చేపల వేట జోరు : బుధవారం రాత్రి కురిసిన వర్షానికి తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాలలో ప్రజలు, రైతులు, యువకులు గురువారం తెల్లవారుజాము నుండే జోరుగా చేపల వేటలెఓ నిమగ్నమయ్యారు. ఒక్కొక్కరు క్వింటాల కొద్ది చేపలను వేటాడి పట్టుకొని మార్కెట్‌లో విక్రయించారు. తిరుమలగిరి మండల కేంద్రంలో తిరునాయకుంట సమీపంలో ఒక్కోక్క చేప 10 నుండి 15 కేజీల వరకు అతి పెద్ద చేపలను కూడా చేపల వేటగాళ్లు పట్టారు.

## ఆకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*నాగారం 27 ప్రభాతవార్త*

గత రెండు రోజులుగా కురుస్తున్న ఆకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పాడు బడిన ఇండ్లు, చెట్లు, కరెంట్ స్తంబాల వద్ద ప్రజలు నిలబడకుండా జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి అధికంగా ఉన్నందున చేపల వేటకు వెళ్లొద్దని గ్రామాల్లో చాటింపు వేయించాలని సూచించారు. అనంతరం ఉధృతంగా ప్రవహిస్తున్న నాగారం పెద్ద చెరువు అలుగును పరిశీలించారు.






## అనంతారం వాగును పరిశీలించిన తహసీల్దార్

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



మండలంలోని అనంతారం బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున తహసీల్దార్ రమణరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని ఆ ప్రాంతంలోకి ఎవరు కూడా వెళ్లకూడదని చెప్పారు. వర్షాల వల్ల వాగులు, వంకలు ప్రవహిస్తున్నాయని చెరువులు అలుగు పోస్తున్నాయని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రైతులు వ్యవసాయ పంపుసెట్ల వద్ద కరెంట్ స్టాటర్లను పెట్టే ప్రయత్నం చేయవద్దని చెప్పారు. ఏలాంటి ప్రమాదాలు ఎదురైన వెంటనే పోలీస్, రెవెన్యూ శాఖకు తెలియజేయాలని తెలిపారు. ఆయన వెంట ఎంపిడిఓ ఉమేష్‌చారి, కమిషనర్ దండు శ్రీను, ఎస్ఐ ప్రసాద్, ఎంపిఓ మారయ్య తదితరులు ఉ

## వర్షాలకు కూలిన ఇల్లు

*అడ్డగూడూరు 27 ప్రభాతవార్త*

ఇటీవల కురుస్తున్న వర్షం తాకిడికి మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన చంద్రయ్య ఎల్లమ్మ దంపతుల ఇల్లు బుధవారం అర్ధరాత్రి కూలిపోయింది. తాము నిద్రలో ఉండగా ఇల్లు కూలిపోయిందని తృటిలో ప్రాణాలను రక్షించుకున్నామని బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆర్థిసాయం అందజేసి తమను ఆదుకోవాలని కోరారు

## వర్షాల కారణంగా రాకపోకలకు ఆటంకం

*అడ్డగూడూరు 27 ప్రభాతవార్త*

విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల మధ్య రాకపోకలకు ఆటంకం కలిగింది. బుధవారం రాత్రి కురిసిన వర్షం ధాటికి చౌళ్లరామారం గ్రామ చౌటకుంట చెరువు అలుగు పోయడంతో వలిగొండ, తొర్రూర్ వెళ్లే జాతీయ రహదారిలో చౌళ్లరామారం గిడ్డంగుల గోదాం వద్ద కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతుండగా రోడ్డుకు ఇరువైపులా మట్టి ఉండడంతో రహదారి మొత్తం నీరు నిలిచింది. దీంతో కాసేపు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం కారణంగా రోడ్డుపై నిలిచిన నీటిని పోలీసులు, అధికారులు స్థానికుల సహయంతో తొలగించే చర్యలు చేపట్టారు. ఎండ కొడితే దుమ్ము వాన పడితే బురదగా ఉండే జాతీయ రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు. అలాగే గోవిందపురం, అడ్డగూడూరు గ్రామాల మధ్య నక్కలగండి వాగు ఉధృతి, ధర్మారం చెరువు పూర్తిగా నిండి అలుగు పోస్తుండగా మానాయికుంట, గట్టుసింగారం, లక్ష్మిదేవికాల్వ, ధర్మారం గ్రామాల ప్రజలకు మండల కేంద్రమైన అడ్డగూడూరుకు రాకపోకలు స్తంభించాయి.

## రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి

*తుంగతుర్తి 27 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గాజుల మహేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాల్లో ప్రధాని నరేంద్ర మోడీ రాజస్థాన్ రాష్ట్రం సికర్ పట్టణం నుండి వర్చువల్‌గా దేశవ్యాప్తంగా 125 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలు జాతికి అంకితం చేస్తున్న సందర్భంగా రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. రైతులకు మోడీ ప్రభుత్వం యూరియా సల్ఫర్ కోటెడ్ విడుదలతో పాటు రైతుల ఖాతాలలో రూ.17 వేల కోట్ల కిసాన్ సమ్మాన్ నిధి రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. కిసాన్ సమృద్ధి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ఫెర్టిలైజర్ యజమానులు, రైతులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



నేరేడుచర్లటౌన్ జూలై 27 ప్రభాతవార్త

భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుజూర్‌నగర్ ఆరీ ్డఓ జగదీశ్వర్‌రెడ్డి కోరారు. ఆ యన గురువారం నేరేడుచర్లలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతోనిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో వర్షాల వలన పారిశుద్ధ్య పనులు చేపడుతూ ప్రజలు రోగాలబారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీధులలో,రహదారులపై, గుంతలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, పారిశుద్ధ ్య సిబ్బంది నిత్యం ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయాలన్నారు. వర్షాల అనంతరంఏఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామాలలో పర్యటిస్తూ రోగాల బారిన పడకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. అంగన్వాడి భవనాలను, పాఠశాలల భవనాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఎలాంటి సంఘటన జరిగినా తక్షణమే జిల్లా అధికారులకు సమాచారం అందించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలకు మూసీనది చెరువులు, కుంటలు, కాలువలు పొంగి పొర్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు మొబైల్ ఫోన్లలో సెల్ఫీలు తీసుకుని ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన ్నందుఅలాంటివి జరగకుండా తగిన బందోబస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి.సరిత, ఎండిఓ శంకరయ్య, ఎన్.ఎస్.పి.డి.ఇ అమరేందర్‌రెడ్డి, ఎస్ఐ పరమేష్, వైద్యాధికారులు పున్న నాగిని, సీతామహాలక్ష్మి, ఎన్ఎస్‌పి జెఈ శృతి, ట్రాన్ ్సకో ఏఈ పందిరి శ్రీనివాస్, పంచాయితీరాజ్ ఏఈ మధు, ఏపివో శేఖర్, మిషన్‌భగీరథ ఏఈ మహేష్, ఎంపిఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసిన గ్రామ పంచాయితీ సిబ్బంది

మేళ్ళచెరువు జూలై 27 ప్రభాతవార్త

స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో 1983 నుంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బంది గురువారంసూర్యపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి జిల్లా కలెక్ ్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. 1983నుంచి మేళ్ళచెరువు గ్రామ పంచాయితీలో పని చేస్తున్నామని, నేటి వరకు కూడా మమ్ములను రెగ్యులర్ చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దయ ఉంచి సుదీర్ఘకాలంగా పని చేస్తున్న మమ్ములను పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ



కార్య క్రమంలో గ్రామ పంచాయితీ సీనియర్ సిబ్బంది పసుపులేటి మల్లికార్జున్‌రావు, అన్నెపంగు వెంకటేశ్వర్లు, కరుణాకర్, జనిగె వెంకటేశ్వర్లు, జో ్యతి, ఫాతిమాతోపాటు పలువురు సీనియర్ సిబ్బంది పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 27 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల బాధ్యత వహించాలని సిపిఐ జిల్లా కార ్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయా ్యయన్నారు. కే ంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకుండా ప్రజలను మతం పేరుతో విభజించి హింసకు కారణమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఆగష్టు 7న కలెక్టరేట్ ఎదుటసిపిఐ ఆధ్వర్యంలో మహా ధర్నాను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు రైతులకు రూ.లక్ష రుణమాఫీ, పేదలకు డబల్ బెడ్‌రూం ఇండ్లు, పోడు భూములకు రైతులకు పట్టాలు, కొత్త రేషన్‌కార్డులు, పేదల ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం అమలు చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మిక, రైతు సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన




కార్య క్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు పాలకూరి బాబు, దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, కొపోౖజు సూర్యనారాయణ, యల్లావుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో కుళ్లిపోయిన గుడ్లు

నేరేడుచర్లటౌన్ జూలై 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో కుళ్లిపోయి కోడిగుడ్లను పంపిణీ చేశారు. ప్రభుత ్వం బాలామృతం స్కీం ద్వారా పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు రోజు ఒక గుడ్డు చొప్పున నెలకు 30 గుడ్లను పంపిణీ చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంలో ఏజెనీ ్సలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కుళ్లిన గుడ్లను సరఫరాచేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అంగన్వాడి సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి వివరణ..అంగన్వాడి సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మిని ఈ విషయమై వివరణ కోరగా ఈనెల 8న అంగన్వాడికేంద్రానికి కోడిగుడ్లువచ్చాయని, వచ్చిన వాటిలో ఒక ట్రే గుడ్లు కుళ్లిపోయాయని, అంగన్వాడి కేంద్రానికి వచ్చిన గుడ్లను పంపిణీ చేసిన అనంతరం మిగిలిన గుడ్లను రోజువారీగా ఉపయోగిస్తామని ఈ గుడ్లలో కుళ్లిపోయిన ఇతర కారణాల వలన ఉపయోగించలేని పరిస్థితి ఉంటే లబ్దిదారులకు పంపిణీ చేయమని తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మరల ఇలాంటి సంఘటనలు భవిష్యత్‌లో జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

# పార్టీలకతీతంగా సమస్యలు పరిష్కరించాలి

హుజూర్‌నగర్ జూలై 27 ప్రభాతవార్త



వివిధ సమస్యలపై తమ వద్దకు వచ్చే ప్రజలకు పార్టీలకతీతంగా సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఐఎన్ టియుసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, టిపిసిసి ప్రచార కమిటి సభ్యులు యరగాని నాగన ్నగౌడ్ అనా ్నరు. ఇటీవలే హుజూర్‌నగర్ ఆరీ ్డఓగా బాధ్యతలు స్వీకరించిన ఎన్,జగదీశ్వర్‌రెడ్డిని గురువారం నాగన్నగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ తెచ్చిన ధరణి పోర్టల్‌తో అనేక మంది రైతులు వివిద సమస్యలతో సతమతమవుతున్నారని, హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు సంబంధి తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారని తెలిపారు. ఆక్రమణలకు గురవుతున్న అమాయ ప్రజల వ్యవసాయ భూములను రక్షించాలని ఆర్డీఓను కోరినట్లు తెలిపారు.

## హుజూర్ నగర్ వార్త



# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది

నేరేడుచర్లటౌన్ జూలై 27 ప్రభాతవార్త



నేరేడుచర ్ల మండలం చిల్లేపల్లి సమీపంలోని మూసీనది గురువారం ఉధృతంగా ప్రవహిస్తోంది. బుధవారం సాయంత్రం నుండి గురువారం తెల్లవారుజాము వరకు నిరంతరం ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో పరిసర ప్రాంతాల నుండి వర్షం నీరు రావడం, మూసీ ప్రాజెక్ట్ నుండి (25వేల క్యూసెకు ్కలు) నీరు విడుదల చేయడంతో మూసీ నది ప్రవాహం పెరిగింది. మండలంలో 30.6 వర్షపాతం నమోదైంది. మూసీనది వద్ద ఎలాంటి ప్రమాదాలుసంభవించకుండా రెవెన్యూ, పోలీస్‌శాఖలు చర్యలు చేపట్టారు. అధికారులు చేపలు పట్టేవారికి, మూసీ నదిని ఉధృతిని తిలకించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నారు.

# పునరావాస కేంద్రానికి తరలింపు

నేరేడుచర్లటౌన్ జూలై 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని శివాజీనగర్‌కు చెందిన ఇంజమూరి వెంకటయ్య కుటుంబాన్ని గురువారం పునరావాస కేంద్రానికి తరలించారు. నిరంతరం వర్షాలు కురుస్తున్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిధిలావస్థకు చేరిన గృహాలను గుర్తించి వారిని స్థానిక టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ వి.సరిత, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మున్సిపల్ సిబ్బంది సైదయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - మండల వైద్యాధికారి డాక్టర్ సన



హుజూర్‌నగర్‌రూరల్ జూలై 27 ప్రభాతవార్త

వర్షాకాలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల వలన సీజనల్ వా ్యధులపట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైదా ్యధికారి డాక్టర్ సన తెలిపారు. గురువారం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థినిలకు వైద్యపరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలుషిత నీరు, ఆహారం వలన కలరా, డయేరియా, కామెర్ల వ్యాధులు ప్రబలుతాయని, దోమల ద్వారాడెంగ్యు, చికెన్ గున్యా, మలేరియా, బోధవ్యాధులు ప్రబలుతాయని, కావున కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడటం, దోమలు కుట్టకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వస్తేఆందోళన చెందకుండా రక్త పరీక్షలు నిర్వహించుకొని, ప్రాథమిక ఆరోగ్యకేం ద్రంలో చికిత్స పొందాలన్నారు. ఈ కార్య క్రమంలో పిహెచ్ఎన్ నూర్జహాన్ బేగం , ఇందిరాల రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# వేతనాలు పెంచకపోతే సమ్మె తప్పదు

## ...పల్లా దేవేందర్‌రెడ్డి




*చింతపల్లి,27జులై,ప్రభాతవార్త:*
మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచకుంటే రాష్ట్ర వ్యాప్త సమ్మె తప్పదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో జరిగిన మిషన్ భగీరథ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆరోపించారు.వేతనాలు సమయానికి రాక సమస్యలతో సతమతమవుతూ మానసిక వేధనకు గురి అవుతూ ఆత్మ హత్యలు చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోకపోవడం విచారకమన్నారు. జివో 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలని,కాంట్రాక్టర్ లైసెన్స్‌లు రద్దు చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని,భవిష్యత్తులో ఏ టెండర్లలోపాల్గొనకుండా చూడాలని కోరారు.మిషన్ భగీరథలో కనీస వేతన చట్టాలు,పిఎఫ్,ఈఎస్ఐ ఎక్కడా అమలు చేయడంలేదని ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా 16వేలమంది మిషన్ భగీరథ కార్మికులు ఉన్నారని,వారికి సరైన వేతనాలు,వారాంత సెలవులు లేకుండా శ్రమ దోపిడికి పాల్పడుతున్నాని ఆరోపించారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో నిరవదిక సమ్మె చేపడతామని హెచ్చా రించారు. ఈ సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గునమోని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల యాదయ్య,పోలె శివ, ప్రధాన కార్యదర్శిగా గ్యార కాషయ్య , సహాయ కార్యదర్శిగా నేనావత్ వినోద్‌కుమార్, బి.యాదగిరి, కోశాధికారిగా ఆర్ హన్మంతు,డి.మల్లేష్, ఈ.రమేష్ ,బి.నర్సింహ,కె.మల్లేష్, నక్క నర్సింహ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శంశుద్దిన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే మోదీ ప్రభుత్వం ధ్యేయం



*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*
దేశంలో తొమ్మిదేళ్ళ మోడి ప్రభుత్వ పాలన రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు కొప్పు భాష తెలిపారు. గురువారం పట్టణంలోని బొట్టుగూడలోని నటరాజ్ టాకీస్ రోడ్డులో గాయత్రి ట్రేడర్స్‌లో కేంద్ర ఎరువుల శాఖ రసాయనాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లో ప్రధానమంత్రి మోడి కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రత్యేక ప్రదర్శనను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్రంలో అమలు చేయడం లేదని దీంతో రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని వెంటనే రైతుల శ్రేయస్సు దృశ్య కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు 1.25లక్షలు కేంద్రాలను జాతికి అంకితం చేశారని తెలిపారు. బిజెపి రాష్ట్ర నాయకురాలు కె. శ్రీదేవిని రెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయ ముడి పదార్థాలు, భూసార పరీక్షలు, ఎరువులు, విత్తనాలు, సలహాలు, పనిముట్లు అందుతాయన్నారు. పిఎం కిసాన్ కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ. 6వేలు మూడు విడతలలో రూ. 2వేల చొప్పున జయ చేస్తుందని పేర్కొన్నారు. పిఎం కిసాన్ 14వ విడత భాగంగా 8.5కోట్ల పైగా రైతు ఖాతాలలో రూ. 17,500 కోట్ల నగదును బదిలీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యాదగిరి చారి, రాష్ట్ర ఇంచార్జి సురేష్ కంబ్లి, రాష్ట్ర సహాయ ఇంచార్జి ప్రవీణ్, జిల్లా ఇంచార్జి రాకేష్, ఇంద్రజిత్తు సింగ్, అభ్యజిత్, ట్రేడర్ యజమాని రవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బునాదిగాని కాల్వకు పండిన గండిని పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

*బీబీనగర్, జూలై 27 ప్రభాతవార్త*



భారీ వర్షాల కారణంగా గురువారం నాడు బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలోని బునాదిగాని కిల్వకు గండి పడటంతో ఇజల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు స్వయంగా వెళ్లి మరమత్తు పనులను పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ శ్రీవాణి, ఇరిగేషన్, పోలీసు శాఖ అధికారులు తదితరులున్నారు.

## బేకరీలు, స్వీట్ హౌజ్‌లపై విస్తృత తనిఖీలు

*చౌటుప్పల్, జూలై 27 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని బేకరీలు, స్వీట్ హౌజ్‌లపై గురువారం ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డా॥సుమన్ కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. బేకరీలు, స్వీట్ హౌజ్‌లు అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని, లేనిలో చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరిస్తూ పలు ఆహార శాంపిల్స్‌ను సేకరించారు. సేకరించిన పదా ర్థాల్లో కల్తీలు ఉన్నట్లుగా రిపోర్టులు వస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## వర్షాల పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, జూలై 27 ప్రభాతవార్త*



గత మూడూ రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు తగు సూచనలు చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సూచించారు. గురువారం పట్టణంలో అధికారులతో కలిసి కలియ తిరుగుతూ ప్రజలను వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండేలా తగు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతల్లోని ముగురు కాల్వాలు, కాలనీలోల నీటి నిల్వాలు లేకుండా చూడాలన్నారు. ఇండ్లల్లోకి వర్షపు నీరు రాకుండా విద్యుత్ సమస్యలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహారించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, డిఇ విశ్వేశ్వర రావు, హనుమాన్ ప్రసాద్, నరసింహా, భరత్, సునిల్ తదితరులున్నారు.

## జనగాంలో గొర్రెల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 27 ప్రభాతవార్త*
సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని శ్రీ మల్లికార్జున గొర్రెల ప్రాథమిక పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో 48 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు సర్పంచు కురుమిద్దె కళమ్మ నాగరాజు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు వంగూరి శ్రీశైలం యాదవ్, వార్డు సభ్యులు శ్రావణ్‌కుమార్, బచ్చనబోయిన శ్రీశైలం, బైకని రాజు, వంగూరి రాజు, పశువైద్య అధికారులు అభినవ్ తదితరులున్నారు.

## హక్కుల సాధనకోసం బిసిలంతా ఏకం కావాలి

*చండూరు,27జులై,ప్రభాతవార్త:*



బిసిలంతా ఏకమై బిస హక్కులను సాధించుకోవాలని ,రాజకీయంగా ఎదగాలని చండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముడిగా ఎర్రన్న యాదవ్ అన్నారు. గురువారం చండూరు మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమాశంలో ఆయన మాట్లాడుతూ ఆగష్టు నెల 6వ తేదీన నల్లగొండలోని చిన వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లోజరిగే బిసిల సింహగర్జన సభకు మునుగోడు నియోజకవర్గ బిసిలు పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.బిసిల హక్కులను సాధించుకునే దిశగా అన్ని కులాల బిసి నాయకులు పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమై బిసినే ఎజెండాగా చేసుకుని రాజకీయంగా ఎదగాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రచార కార్యదర్శి కట్ల జగన్నాథంగౌడ్, బిసి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మాల్గా యాదయ్య, చండూరు గణేషాచారి, వెంకన్న, ఇంద్రయ్య, భగవతాచారి, నిమ్మల దశరథ, బోడ రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నీటి కలుషిత నివారణకు తగిన చర్యలు చేపట్టాలి

*మర్రిగూడ, జూలై 27 ప్రభాతవార్త*
ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కాలువలు, రోడ్లు జలమయంగా మారాయని, ఏవైనా పైప్ లీకేజిలు ఉన్నచో మంచి నీరు కలుషితమయ్యే అవ కాశం ఉన్నందున ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు ఏవైనా చిన్నపాటి లీకేజలు, మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టి నీటి కలుషిత నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెయిన్ గ్రిడ్‌లో లీకేజిలు ఉంటే తక్షణమే తెలపాలని సూచించారు. ట్యాంకులలో చిన్న చిన్న వాన పాములు, తోక పురుగులు ఈ సమయంలోనే వచ్చి చేరే అవకాశం ఉన్నందున ట్యాంకులను ప్రతి పది రోజులకొకసారి శుభ్రం చేయాలన్నారు. ఈ సమయంలో వ్యాధికారక బ్యాక్టీరియాలు నీటిలో వచ్చి చేరే అవకాశం ఉన్నందున ప్రతి రోజు ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ 10 వేల లీటర్లకు 50 గ్రాముల చొప్పున కలపాలని సూచించారు. తగు చర్యలు పాటించి నీటి నివారణకు అరికట్టి సంబంధిత రోగాలను తరిమేయాలని ఆయన స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా సిరపంగి శ్రీనివాస్

*మర్రిగూడ, జూలై 27 ప్రభాతవార్త*
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిరప ంగి శ్రీనివాస్‌కు గురువారం రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నాగరి ప్రీతం ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఆదిమళ్ల శంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిరపంగి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి తీసుకురావడానికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్, కొత్తపల్లి మధు పాల్గొన్నారు.



# పాలిట్రిక్స్!




- కాంగ్రెస్ కంచుకోటపై కమలం చూపు
- ఈ రెండు పార్టీలను బీట్ చేస్తామంటున్న బిఆర్ఎస్

**నల్లగొండటౌన్ ప్రభాతవార్త**

**రాజకీయానికి మలుపులు నేర్పించిన జిల్లా, చూపించిన జిల్లా ఉమ్మడి నల్లగొండ..! పాలిటిక్స్ ఎపుడు ఎలా మారతాయో.. అధిపత్యం ఎలా చేతులు మారుతుందో అంత ఈజీగా అంచనా వేయలేం. స్పష్టమైన తీర్పు ఇవ్వడంలో నల్లగొండ ఓటర్లు ముందుంటారు. పార్టీలన్నీ ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోయిన వేళ.. నల్లగొండ పార్లమెంట్ రాజకీయం ఆసక్తి రేపుతుంది. నల్లగొండ ఎంపి సీటు గెలిచి రికార్డ్ బ్రేక్ చేయాలని బిఆర్ఎస్ పావులు కదుపుతుంటే, కంచుకోటపై పట్టు సాధించాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది.**

రెండు పార్టీలలో లుకలుకలపై నజర్ పెంచిన బిజెపి ఆపరేషన్ ఆకర్ష్ అంటుంటే.. టిడిపి కూడా పోటీకి సై అంటుంది. కాంగ్రెస్‌కు కంచుకోటను బద్దలు కొడతామంటున్న బిజెపి, బిఆర్ఎస్ నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గానికి దేశస్థాయిలో గుర్తింపు ఉంది. 1952లో ఏర్పడిన ఈ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోట. గులాబి పార్టీ ఇప్పటి వరకు నల్లగొండ ఎంపి గెలవలేదు.ఏడుసార్లు కాం గ్రెస్, వామపక్షాలు విజయం సాధించగా.. రెండుసార్లు టిడిపి విజయం సాధించాయి. నల్లగొండ లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలను కారుపార్టీ కైవసం చేసుకోగా, పార్లమెంట్ స్థానంలో మాత్రం జెండా ఎగురవేయలేకపోయింది. నల్లగొండ అంటేనే కాంగ్రెస్‌కు కంచుకోట. అలాంటి కోటకు బీటలు వారుతోంది.దీంతో వచ్చే ఎని న్నకలలో ఎలాగైనా సత్తా చాటాలని కాంగ్రెస్ పావులు కదుపుతుంటే..ఎంపి సీటుతో పాటు అసెంబ్లీ స్థానాలను క్లీన్‌స్వీప్ చేయాలని బిఆర్ఎస్ టార్గెట్‌గా పెట్టుకుంది. బిజెపికి బలం తక్కువే అయినా, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ముందు పెట్టి చక్రం తిప్పాలని కమలం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. దీంతో నల్లగొండ రాజకీయం ఆసక్తికరంగా మారింది.

### నల్లగొండ పోటీలో నిలిచేదెవరు..? గెలిచేది ఎవరు..?

నల్లగొండ పార్లమెంట్‌కు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సిట్టింగ్ ఎంపిగా ఉన్నారు. ఈసారి ఆయన అసెంబ్లీకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఓడితే తప్ప..ఉత్తమ్ మరోసారి ఎంపిగా పోటీ చేయడం దాదాపు లేనట్టే.. దీంతో ఎంపి టికెట్ రేసులో పార్టీ సీనియర్ నేతలు జానారెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బిఆర్ఎస్‌లో ఉన్న ఓ మాజీ ఎమ్మెల్సీ కూడా కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్ నుంచి గత ఎన్నికలలో పోటీ చేసిన వేమిరెడ్డి నర్సింహారెడ్డితోపాటు ..మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డిలో ఒకరు బరిలోకి దిగే అవకాశాలున్నాయి. జాతీయస్థాయిలో బిఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్న వేళ..ఎంపి అభ్యర్థుల విషయంలో కెసిఆర్ ఆచితూచి నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయి. జాతీయస్థాయి పొత్తులు, అవసరాలకు అనుగుణంగా వామపక్షాలకు సీట్లు కేటాయించినా ఆశ్చర్యపోనవసరం లేదనే చర్చ నడుస్తుంది. ఇక బిజెపి కూడా నల్లగొండ మీద గురిపెట్టింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఆధారంగా అభ్యర్థిని ఫైనల్ చేసే చాన్స్ ఉంది. ఉమ్మడిజిల్లాలో బలమైన నేతగా ఉన్న సంకినేని వెంకటేశ్వరరావుకు కమలం పార్టీనుంచి రేసులో నిలిచే అవకాశం ఉంది.బిఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి బలమైన నేత కమలం గూటికి చేరుకుంటే.. వారిని పోటీకి దింపే అవకాశాలు కూడా లేకపోలేదు.

### కోమటిరెడ్డి కుటుంబానికి కంచుకోటగా ఉన్న నల్లగొండ ఈసారి ఎవరిది.?

నల్లగొండ పార్లమెంట్ పరిధిలో నల ్లగొండతో పాటు దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట అసెంబ్లీ సెగె ్మంట్‌లు ఉన్నాయి. నల్లగొండ నుంచి కంచర్ల భూపాల్‌రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. వచ్చే ఎన్నికలలో ఆయనకే టికెట్ దాదాపు కనా ్ఫర్మ్. ఐతే సొంత పార్టీలో గ్రూప్ తగాదాలు కంచర్లకు ఇ బ్బందిగా మారుతున్న పరిస్థితి కనిపిస్తుంది. స్థానిక నేతలకు, కంచర్లకు మధ్య గ్యాప్ పెరిగిందనే ప్రచారం నడుస్తుంది. ఇక కంచర్లను మార్చే అవకాశం ఉంటే .. తనయుడు గుత్తా అమిత్‌రెడ్డికి టికెట్ దక్కేలా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. కోమటిరెడ్డి కుటుంబానికి నల్లగొండ కంచు కోట. గత ఎన్నికలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇక్కడ నుంచి పోటీ చేయగా.. ఆయన తీరుతో ఈసారి కాంగ్రెస్ టికెట్ ఇస్తుందా లేదా అనే అనుమానాలు వినిపిస్తున్నాయి. నల ్లగొండ అసెంబ్లీ రేసులో కోమటిరెడ్డి వెంకటరెడ్డితోపాటు దుబ్బాక నర్సింహారెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. బిజెపి నుంచి నూకల నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పేర్లు ప్రచారంలో ఉన్నా బలమైన నాయకులు ఎవరైనా చేరితే వారికే బిజెపి టికెట్ దక్కే అవకాశాలు ఉనా న్నయి.బిఆర్ఎస్, వామపక్షాల పొత్తు . . న ి ఎ ి ఐ ి అవకాశమిస్తుందా..?దేవరకొండ..ఎస్టీ రిజర్ ్వడ్ నియోజకవర్గం. రవీంద్రనాయక్ సిట్టింగ్ ఎమె ్మల్యేగా ఉన్నారు. టికెట్ విషయంలో ఆయనకు పెద్దగా పోటీ కనిపించడం లేదు. దీంతో ఈసారి ఎన్నికలలోను రవీంద్రనాయక్ కారు పార్టీనుంచి పోటీకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. ఐతే బిఆర్ఎస్, వామపక్షాల పొత్తులో భాగంగా ..ఈ సీటును సిపిఐకి కేటాయించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ నుంచి టికెట్ కోసం గట్టి పోటీ కనిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే బాలునాయక్‌తోపాటు ఉస్మానియా జెఏసికి చెందిన రవినాయక్.. స్థానిక నేతలు భీల్యానాయక్, కిషన్‌నాయక్ టికెట్ ఆశిస్తున్నారు.

### అంగబలం, అర్థబలం ఉన్న నాయకుడికోసం కమలం పార్టీ అన్వేషణ...

నల్లగొండ పరిధిలో కీలక నియోజకవర్గం ..నాగార్జునసాగర్. నోముల భగత్ సిట్టింగ్ ఎమె ్మల్యేగా ఉన్నారు. నోము ల నర్సింహ్మయ్య అకాల మరణంతో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిపై నోముల భగత్ సంచలన విజయం సాధించారు. బిఆర్ఎస్ తరపున మరోసారి భగత్ బరిలో నిలిచే అవకాశాలు ఎకు ్కవగా కనిపిసు ్తన్నాయి. గొర్రెల, మేకల సహకార సంస్థ చైర్మన్‌గా ఉన్న ఓయు విద్యార్థినేత దూదిమెట్ల బాలరాజుయాదవ్ కూడా ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తునా ్నరు. కాంగ్రెస్ నుంచి జానారెడ్డి పోటీ చేస్తారా లేదంటే తనయుడు రఘువీర్‌రెడ్డిని బరిలోకి దింపుతారా అన్నది ఆసక్తికరంగా మారింది. రఘువీర్‌రెడ్డి మరో నియోజకవర్గం నుంచి బరిలోకి దిగితే ..జానారెడ్డి మరోసారి పోటీలో నిలిచే ఛాన్స్ ఉంది. బిజెపికి ఇక్కడ బలమైన అభ్యర్ది లేరు.గత ఎన్నికలలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో అంగబలం, అర్ధబలం ఉన ్న నాయకుడికోసం కమలం పార్టీ అన్వేషిస్తుంది. ఆపరేషన్ ఆకర్ష్‌కు పదును పెంచిందనే చర్చ జరుగుతుంది. మిరా ్యలగూడలో నలమోతు భాస ్కర్‌రావు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. నియోజకవర్గంలో వ్యతిరేక పవనాలు వీస్తుండటంతో ..మరో నియోజకవర ్గంపై ఆయన కన్నేసినట్లు ప్రచారం జరుగుతోంది. అటు పొత్తులో భాగంగా మిర్యాలగూడ సీటును సిపిఎంకు కేటాయించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం నడుస్తోంది. అదే జరిగితే సిపిఎం నుంచి జూలకంటి రంగారెడ్డి బరిలో నిలవడం దాదాపు ఖాయం అయినట్లే. కాంగ్రెస్ నుంచి డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. పార్టీ సీనియర్ నేత జానారెడ్డి నాగార్జునసాగర్ బరిలో దిగాలను కుంటే తనయుడు రఘువీర్‌రెడి ్డని మిరా ్యలగూడ నుంచి పోటీ చేయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మిర్యాలగూడలో బిజెపికి బలమైన అభ్యర్థి లేరు. ఇతర పార్టీ లుకలుకలతో బలమైన అభ్యర్థి ఎవరైనా తమపార్టీలో చేరిపోతారేమోనని ఆశగా ఎదురు చూసు ్తంది బిజెపి. హుజూర్‌నగర్ నుంచి శానంపూడి సైదిరెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఉప ఎన్నికలలో ఉత ్తమ్ సతీమణి పద్మావతిని ఓడించి భారీ మెజార్టీతో సైదిరెడ్డి విజయం సాధించారు. బిఆర్ఎస్ నుంచి ఈసారి కూడా ఆయనే పోటీ చేయనున్నారు. ప్రస్తుతం నల్లగొండ ఎంపిగా ఉన్న ఉత్తమ్ ఈసారి శాసనసభకు పోటీ చేస్తానని చెపుతున్నా ..అది హుజూర్‌నగర్ నుంచా.. కోదాడ నుంచా అనేది క్లారిటి లేదు. ప్రస్తుత రాజకీయ పరిణామాల మధ్య హుజూర్‌నగర్‌లో టఫ్ ఫైట్ కనిపించే అవకాశం ఉంది. దీంతో ఉత ్తమ్ కోదాడకు మొగ్గు చూపుతారని ..హుజూర్‌నగర్ నుంచి సతీమణి పదా ్మవతిని పోటీకి దించుతారనే ప్రచారం జరుగుతుంది. ఇద్దరికీ పోటీ చేసే అవకాశం దక్కకపోతే ..హుజూర్‌నగర్ నుంచి ఎన్ఆర్ఐ అప్పిరెడ్డి చాన్ ్స దక్కవచ్చు. ఉప ఎన్నికలలో డిపాజిట్ కూడా దక్కించుకోని బిజెపి..ఈసారి కొత్తవారిని బరిలోకి దింపే ఛాన్స్ ఉంది.

### కోదాడపై నేతల అశలు..

కోదాడలో బొల్లం మల్లయ్యయాదవ్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. వచ్చే ఎన్నికలలో ఇక్కడ పోటీ ఆసక్తికరంగా కనిపించడం ఖాయంగా కనిపిస్తోంది. బిఆర్ఎస్‌ను వర్గవిభేధాలు వెంటాడుతున్నాయి. ఎమ్మెల్యేకు, మున్సిపల్ చైర్మన్‌కు మధ్య గ్యాప్ పెరిగిందన్న చర్చ జరుగుతుంది. సిట్టింగ్‌లకు టికెట్ అని కెసిఆర్ ప్రకటించినా ..బిఆర్ఎస్ నుంచి శశిధర్‌రెడ్డి ఆశలు పెంచుకుంటున్నారు. ఇక కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ లేదా ఆయన సతీమణి పద్మావతి బరిలోకిదిగే ఛాన్స్ ఉంది. ఎమ్యెల్యే మీద జనాల్లో వ్యతిరేకత ఉందని, అదే ప్లస్ అవుతుందని కాంగ్రెస్‌పార్టీ అంచనా వేస్తోంది. దీంతో కోదాడ నుంచి పోటీకి ఉత్తమ్ ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో రీబౌన్ ్స అయ్యేప్రయత్నాలు మొదలు పెట్టిన టిడిపి.. కోదాడమీద స్పెషల్ నజర్ పెట్టినట్లు కనిపిస్తుంది. ఒకప్పుడు కంచుకోట అయిన కోదాడలో ..ఈసారి అభ్యర్థిని నిలిపేందుకు సైకిల్‌పార్టీ సిద్ధమవుతుందని ప్రచారం నడుస్తోంది. ఇక్కడ బిజెపి బలమైన అభ్యర్థికోసం వెతుకుతోంది.




### సూర్యాపేట ముక్కోణపు పోటీ ..

సూర్యపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈసారి సూర ్యపేటలో ముక్కోణపు పోటీ ఖాయంగా కనిపిస్తోంది. జగదీష్‌రెడ్డికి పోటీగా కాంగ్రెస్, బిజెపి బలమైన అభ్యర్థులను బరిలోకి దింపేందుకు సిద్ధం అవుతుంది. బిఆర్ఎస్ నుంచి జగదీష్‌రెడ్డి పోటీ చేయడం ఖాయం కాగా.. కాంగ్రెస్ నుంచి సీనియర్ నేత దామోదర్‌రెడ్డితోపాటు పటేల్ రమేష్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. దామోదర్‌రెడ్డిని నల్లగొండ ఎంపిగా బరిలో దింపాలని భావిస్తే.. రమేష్‌రెడ్డికి రూల్ క్లియర్ అయినట్లే..పిసిసి ఛీఫ్ రేవంత్ కూడా రమేష్‌రెడ్డి వైపు మొగ్గు చూపుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. బిజెపి నుంచి సంకినేని వెంకటేశ్వరరావుతోపాటు మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ టికెట్ ఆశిస్తున్నారు. నల్లగొండ ఎంపిగా సంకినేని పోటీకి అంగీకరిస్తే..సూర్యపేటలో బూర నర్సయ్యగౌడ్ బిజెపి తరపున బరిలో నిలవడం ఖాయం. బిఆర్ఎస్ నుంచి బిజెపి గూటికి చేరుకున్న బూర సూర్యపేటలో గెలిచి తీరాలన్న పట్టుదలమీద కనిపిస్తున్నారు.

### నల్లగొండలో బిజెపి ఆపరేషన్ ఆకర్ష్..

నల్లగొండ రాజకీయాలు ఎపుడూ అసక్తికరమే.. ఓటర్ తీర్పు క్లియర్‌గా ఉంటుందిక్కడ.. ఒకపుడు కంచుకోటగా ఉన్న నల ్లగొండలో కాంగ్రెస్ స్లో అయింది. ఐతే అసెంబ్లీ ఎన్నికలలో బౌన్స్ బ్యాక్ అయి తిరిగి పట్టుసాధించాలని హస్తం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఐతే పార్టీలో గ్రూప్ తగాదాలు కాంగ్రెస్‌కు ఇబ ్బందిగా మారే ఛాన్స్ ఉంది. హస్తం పార్టీలో నాయకులంతా ఎవరికి వారే అన్నట్ల ్లగా కనిపిస్తున్నారు. ముఖ్యంగా జిల్లా రాజకీయాలపై పట్టున్నకోమటిరెడ్డి బ్రదర్స్‌లో ఒకరు బిజెపిలో చేరగా, మరొకరు పార్టీమీద అసంతృప్తితో కనిపిస్తున్నారు. ఇది ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ఆసక్తిగా మారింది. తీరని కలగా ఉన్న నల్లగొండ పార ్లమెంట్‌లో పాగా వేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పాలని వ్యూహాలు రచిస్తున్న వేళ ..ఎంపి స్థానాలు గెలుచుకోవడం గులాబి పార్టీకి చాలా ముఖ్యం. దీంతో జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. ఇక అటు టిడిపి కూడా కోదాడ మీద కాన్సన్‌ట్రేట్ చేయడం,. బిజెపి ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టడంతో.నల్లగొండ రాజకీయాలలో ఎపుడు ఏమైనా జరగొచ్చు అనే చర్చ నడుస్తోంది.